ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
శనివారం 18-04-2026 పేజీలు : 16

## బెల్లంపల్లిలో నిషేధిత ప్లాస్టిక్‌పై
# కఠిన చర్యలు

9 పేజీలో...



- 40 కిలోల ప్లాస్టిక్ స్వాధీనం
- రూ.16 వేలు జరిమానా

## భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి



భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సందర్భంగా.. ఢిల్లీ లోని అధికారిక నివాసంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. రాధాకృష్ణన్ దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. భారతదేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతిగా సేవలందించారన్నారు. భారతదేశం గర్వించదగ్గ గొప్ప తత్వవేత్త, విద్యావేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహనతోనే
# ప్రాణాపాయం దూరం!

-ట్రామా కేర్ సెంటర్ సిబ్బందితో కలిసి వాహన చోదకులకు ప్రాథమిక చికిత్సపై శిక్షణ

4 పేజీలో...



## బట్వాన్‌పల్లికి నిధులు కేటాయించలేదు

ఏకపక్షంగా నిధుల పంపిణీ చేస్తున్నారు -- సర్పంచ్ సింగతి రాజేష్

11 పేజీలో...



# 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ సేకరించండి...

- 5 శాతం నూకతో బాయిల్డ్ రైస్ సరఫరాకు సిద్ధం...
- పాత బకాయిలు రూ. 1,468.94 కోట్లు విడుదల చేయండి...
- పోషకాహార బియ్యం పంపిణీని పునఃప్రారంభించండి
- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి



ఢిల్లీ: యాసంగి పంటకు సంబంధించి తెలంగాణ నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటీ) బాయిల్డ్ రైస్ సేకరించాలని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో ధాన్యం యాసంగి పంట బాయిల్డ్ రైస్ మిల్లింగ్కు అనుకూలమని వారు కేంద్ర మంత్రికి తెలియజేశారు. గత ఆరు యాసంగి సీజన్లలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరా గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుందన్నారు.

ఢిల్లీలో కేంద్ర మంత్రి జోషిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి శుక్రవారం ఉదయం కలిశారు. దేశవ్యాప్తంగా బాయిల్డ్ రైస్కు భారీ డిమాండ్ ఉన్నందున సరఫరా పెంచాలని ఇటీవల కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం అధికారులు సూచించిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. తెలంగాణలో ఈ యాసంగి సీజన్లో 90 ఎల్ఎంటీ ధాన్యం ఉ

9 పేజీలో...

# భూముల పరిరక్షణ –సక్రమ వినియోగంపై ప్రత్యేక దృష్టి

బోరుపట్ల కళ్ళు దుకాణాన్ని ధ్వంసం చేసిన ఎక్సైజ్ శాఖ అధికారులు
కోర్టు ఆదేశాలను దిక్కరించిన ఎక్సైజ్ శాఖ వారిపై తగిన చర్యలు తీసుకోవాలి
గీతా పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు అంజాగౌడ్ ఆరోపణ బోర పట్ల
గ్రామ పెద్దల సమక్షంలో తమకు న్యాయం చేయాలి



విజన్ ఆంధ్ర హత్నూర :హత్నూర మండలం బోరుపట్ల గ్రామంలో గీత కార్మిక శాఖ సహకార సంఘం సొసైటీ ఉపాధ్యక్షులు అంజా గౌడ్ గ్రామస్తుల ఒప్పందం ప్రకారం కళ్ళు దుకాణం కొనసాగుతుండగా ఎక్సైజ్ శాఖ అధికారులు వచ్చి తమ కళ్ళు దుకాణాన్ని ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు గీత పారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షులు అంజాగౌడ్ మాట్లాడుతూ గ్రామస్తులు గ్రామ పెద్దల సమక్షంలో తాను దుకాణం ఏర్పాటు చేశానని ఆయన తెలిపారు దీని ఓర్వలేక కొంతమంది ఏ సొసైటీ సభ్యులు లేనిపోని తప్పుడు ప్రచారాలు కల్పిస్తూ ఎక్సైజ్ శాఖ వారికి సమాచారం ఇచ్చి తమను ఇబ్బందిలకు గురిచేస్తున్నారని ఆయన తెలిపారు కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని లెక్కచేయకుండా ఎక్సైజ్ శాఖ అధికారులు తమ కళ్ళు దుకాణాన్ని ధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన తెలిపారు బోరుపట్ల గ్రామానికి వచ్చి గ్రామ పెద్దలు పాలకవర్గం ప్రజల సమక్షంలో మాట్లాడి తమకు న్యాయం చేసే విధంగా చూడాలని ఆయన అన్నారు

# భారీ నిరసనకు దిగిన ప్రభుత్వ ఉద్యోగులు



## -గాదిగూడ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట పీఆర్ సీ డిఏ కోసం పెద్ద ఎత్తున పోరాటం

గాదిగూడ,ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర):తమ డిమాండ్లు, సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగులు జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం గాదిగూడ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చెప్పటి ఉద్యమ బాట పట్టారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అరవింద్ మాట్లాడుతూ న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసమే మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగడం జరిగిందని అన్నారు.అదేవిదంగా తెలంగాణ ఉద్యోగుల పి ఆర్ సి ను జూన్ రెండు లోగా అమలు చేయాలని అదేవిధంగా తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.మే ఒకటిలోగా హెల్త్ కార్డులను అమలు చేసి మేనిఫెస్టో చెప్పిన విధంగా సిపిఎస్ ను రద్దు చేయాలని బారి ఎత్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా గాదిగూడ మండల తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి కు వినతి పత్రం అందించారు.ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉద్యోగులు,రెవెన్యూ డిపార్ట్మెంట్ పాల్గొని విజయవంతం చేయడం జారిందాన్నారు.ఉపాధ్యాయులు మెస్రం శేఖర్ బాబు,అరవింద్,మెస్రం లింగు,హేరేకుంరా రామారావు,దిలీప్,బాబు, చైతన్య, మహేందర్,షేకు,దేవిదాస్,కేశవరావు,ఉపాధ్యాయురాలు అంకిత, దీక్షిత,కృష్ణవేణి,ఆశమ్మ,శబ, తుకారాం,మండల జెఏసీ ఉపాధ్యాయుల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంటల పైన అవగాహన

కొడంగల్ నియోజకవర్గం లోని హనుమన్ పల్లి గ్రామంలో ఏఈఓ నరేందర్ సార్ గారి ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డిస్టిక్ ఆఫీసర్ జాన్ సుధాకర్ సార్ మండల ఆఫీసర్ రామకృష్ణ సార్ పాల్గొన్నారు . రైతులకు అంతర్ పంటలు ఆయిల్ ఫామ్ పంటల పైన అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోటకొండ శ్రీలతరామ్ భక్తిమల్ల శ్రీకాంత్ వార్డ్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే సురక్షితం

## - మంచిర్యాల డీసీపీ భాస్కర్

మందమర్రి,ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర) : ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారానే ప్రాణాలను కాపాడుకోగలమని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ పేర్కొన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మందమర్రి టోల్ ప్లాజా వద్ద రోడ్డు భద్రత, గోల్డెన్ అవర్, సీపీఆర్ పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన మొదటి గంట గోల్డెన్ అవర్ ఎంతో విలువైనదని, ఆ సమయంలో బాధితులకు సరైన వైద్యం అందిస్తే ప్రాణాలను కాపాడవచ్చని డీసీపీ వివరించారు.అనంతరం గుండెపోటు,శ్వాస ఆగిపోయినప్పుడు ప్రాణాపాయం నుండి ఎలా తప్పించాలో వైద్య నిపుణులు అవగాహన కల్పించారు.అలాగే యమధర్మరాజు, చిత్రగుప్తుడి వేషధారణలతో ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.డ్రైవర్లకు, రోడ్ సైడ్ షాపుల వారికి డీసీపీ చేతుల మీదుగా ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందజేశారు. హెల్మెట్ ధరించడం,సీట్‌బెల్ట్ పెట్టుకోవడం బాధ్యతగా భావించాలని, ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



ఈ కార్య క్రమంలో సీఐ రమేష్, పలు వురు ఎస్ఐలు, వైద్య నిపుణులు పాల్గొన్నారు.

# తెలంగాణను అవమాన పరిచిన ఎంపీ తేజస్విసూర్య లోక్ సభలో కొనసాగే అర్హత లేదు

## బుర్ర శ్రీనివాస్ గౌడ్,తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక స్టేట్ జనరల్ సెక్రెటరీ

హుస్నాబాద్, విజన్ ఆంధ్ర ఏప్రిల్ 17 : తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాట్లాడడం సరికాదని తను ఎంపీగా కొనసాగే అర్హత లేదని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక స్టేట్ జనరల్ సెక్రెటరీ బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం రోజున సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ గురించి, తెలంగాణ పోరాటం గురించి అవగాహన లేని దద్దమ్మ మాటలు మాట్లాడుతున్నాడని, పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ దేశ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మీద బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలు అవివేకం అని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్, భారత్ విభజనతో పోల్చడం మూర్ఖత్వం అని అన్నారు.తెలంగాణ ఆవిర్భావం దశాబ్దాల పోరాట ఫలితమని, తెలంగాణ సకల జనుల పోరాటం, అని ఆత్మబలిదానాల ఫలితం అని భారత రాజ్యాంగానికి లోబడి దేశ అత్యున్నత పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.



దేశ పార్లమెంట్ లో తెలంగాణపై విషం చిమ్ముతుంటే తెలంగాణ ప్రజల ఓట్లతో ఎంపీలుగా ఎన్నికైన 8 మంది బీజేపీ ఎంపీలు తేజస్వీ సూర్య వ్యాఖ్యలను ఖండించకుండా ఎందుకు మౌనంగా కూర్చున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణను కించపరిచే విధంగా మాట్లాడిన తేజస్విసూర్య తన మాటల్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని బిజెపి పార్టీ తెలంగాణ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని,బిజెపి ఎంపీ అలా అడ్డగోలుగా మాట్లాడుతున్నా తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ , నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సిగ్గుచేటని,తేజస్వి సూర్య వ్యాఖ్యల పట్ల ప్రజలకు ఏం సమాధానం చెబుతారని కేంద్ర మంత్రులను ప్రశ్నించారు.

# చింతల్‌లో టాటా వారి 'స్టార్ బజార్, జుడియో' ప్రారంభం

## -ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె.యం. ప్రతాప్

## -స్థానిక ప్రజలకు అందుబాటులోకి నాణ్యమైన సేవలు: ప్రతాప్

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని మాణిక్య నగర్, చింతల్ ప్రాంత వాసులకు ప్రముఖ బహుళజాతి సంస్థ 'టాటా' గ్రూప్ షాపింగ్ అనుభవాన్ని మరింత చేరువ చేసింది. చింతల్ లోని ప్రతాప్ ఎస్టేట్స్ భవనంలో ఏర్పాటు చేసిన స్టార్ బజార్ (ఖ్రితీ మీుతీనెవ్) జుడియో (బఎఆశీ) షోరూమ్‌లను రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి స్టోర్లను ప్రారంభించిన అనంతరం ప్రతాప్ మాట్లాడుతూ.. మాణిక్య నగర్ వంటి నివాస ప్రాంతాల మధ్య స్టార్ బజార్, జుడియోలను అందుబాటులోకి తీసుకువచ్చినందుకు టాటా అండ్ టెస్కో ఎంటర్ప్రైజెస్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రఖ్యాత టాటా సంస్థలు ఇక్కడ తమ శాఖలను ప్రారంభించడం వల్ల స్థానిక ప్రజలకు అంతర్జాతీయ స్థాయి షాపింగ్ అనుభవం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.

ప్రజలకు సమయం, ధనం ఆదా:

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు: అందుబాటులో నాణ్యత: చింతల్, చుట్టుపక్కల కాలనీల, బస్తీల ప్రజలు ఇకపై నిత్యావసరాలు, వస్త్రాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. తక్కువ ధరలు: అతి తక్కువ ధరలకే నాణ్యమైన సరుకులు వినియోగదారులకు లభించడం శుభపరిణామం. సమయ



ఆదా: ఇంటి వద్దకే షాపింగ్ సౌకర్యం రావడం వల్ల ట్రాఫిక్ కష్టాలు తప్పుతాయని, తద్వారా విలువైన సమయం వృధా కాకుండా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్, టాటా ట్రెంట్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ తుమ్మల సురేందర్, ప్రాజెక్ట్స్ మేనేజర్ సునీల్ కుమార్ పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ కాలనీల, బస్తీల సంక్షేమ సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కొత్త షోరూమ్‌లను సందర్శించారు. షోరూమ్ లోపల లభిస్తున్న సౌకర్యాలను, వస్తువుల నాణ్యతను అతిథులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# హుజూర్‌నగర్‌లో వీధి కుక్కల స్వైర విహారం:

## -ప్రజల ప్రాణాలు పోతే బాధ్యులెవరు?

హుజూర్‌నగర్, ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర ) :హుజూర్‌నగర్ మున్సిపల్ పరిధిలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ మితిమీరిపోతోంది. పట్టణంలోని 3వ, 19వ, 23వ వార్డుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా చిన్నారులు, మహిళలు, వృద్ధులు వీధుల్లోకి రావాలంటేనే వణికిపోతున్నారు. ఇటీవలి కాలంలో కుక్కల దాడుల్లో పలువురు గాయపడటం స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

కాగితాలకే పరిమితమైన నియంత్రణ చర్యలు

కుక్కల నియంత్రణ కోసం చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ అధికారులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. యానిమల్ బర్త్ కంట్రోల్ (ూదీజ) ప్రోగ్రామ్ పట్టాలెక్కడం లేదు. కుక్కలకు స్టెరిలైజేషన్ (శస్త్రచికిత్స), రేబీస్ టీకాలు వేయడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారని పట్టణ వాసులు మండిపడుతున్నారు.

ప్రజల భద్రత గాలికేనా?

చట్టపరంగా కుక్కలను చంపడం నిషిద్ధం కావడంతో, ప్రభుత్వం సూచించిన స్టెరిలైజేషన్ మార్గదర్శకాలను పాటించాల్సి ఉంది. అయితే హుజూర్‌నగర్‌లో కుక్కల నియంత్రణ బృందాలు ఎక్కడా కనిపించడం లేదని, ప్రజల ఫిర్యాదులను అధికారులు బుట్టదాఖలు చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "ప్రజల ప్రాణాలు పోయాక స్పందిస్తారా?" అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



తక్షణ చర్యలు చేపట్టాలి

మున్సిపల్ పాలకవర్గ నిర్లక్ష్యం వల్ల సమస్య మరింత జటిలమవుతోందని, ఇది కేవలం పరిపాలనా వైఫల్యం మాత్రమే కాకుండా ప్రజల భద్రత పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని సామాజిక కార్యకర్త నవాబ్ జానీ పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ మరియు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి కుక్కల బెడదను నివారించాలని, లేనిపక్షంలో పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశముందని హుజూర్‌నగర్ ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# వెంకట్రావుపేట్ గ్రామంలో సిసి రోడ్డు పనులకు భూమి పూజ



అందోల్ ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని వెంకట్రావుపేట్ గ్రామంలో శుక్రవారం సీసి రోడ్డు పనులకు భూమి పూజ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు సర్పంచ్ నరసింహారెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బసన్న గారి బలరాం, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకిషన్,సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,సాయిబాబా, సాయిలు, శ్రీశైలం,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన...



బోధన్, ఏప్రిల్17 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాల నివారణపై అగ్ని మాపక శాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్ని మాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ ట్రైనింగ్, అగ్ని ప్రమాదాలపై అవగాహన, ప్రాథమిక అగ్నిమాపక పరికరాలను ఎలా వాడాలి ప్రాక్టికల్ గా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి సుభాష్, సిబ్బంది, డాక్టర్ ప్రవీణ్ కుమార్, మెడికల్ డిపార్ట్మెంట్ స్టాప్, నర్సింగ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

### - ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్

దౌల్తాబాద్,ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర: తెలంగాణలో ఇటీవల విడుదలైన కుల గణన నివేదిక ప్రకారం మాదిగల జనాభా సుమారు 10.3 శాతంగా తేలిందని, ఆ మేరకు ఎస్సీ వర్గీకరణలో 10 నుంచి 11 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు ముక్కపల్లి రాజు మాదిగ మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ గతంలో చెప్పినట్లుగానే మాదిగల జనాభా అధికమని కుల గణన రిపోర్ట్ రుజువు చేసిందన్నారు. 9 శాతం రిజర్వేషన్‌ను స్వాగతించిన వారు జాతికి అన్యాయం చేశారని విమర్శించారు. అన్ని రకాల ప్రభుత్వ నియామకాల్లో మాదిగలకు 11 శాతం వాటా ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా వైఖరిలో మార్పు తీసుకువచ్చి న్యాయం చేయాలని, మాదిగల పేదరిక నిర్మూలనకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూమిలేని పేదలకు భూములు పంచాలని కోరారు. మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశత జయంతి కమిటీలో మంద కృష్ణ మాదిగను సభ్యుడిగా నియమించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు , యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన

బెల్లంపల్లి ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర): బెల్లంపల్లి కాసిపేట మండలం మామిడి గూడెం గ్రామంలో ఈరోజు రైతులకు నకిలీ పత్తి విత్తనాలు హెచ్ టి కాటన్ సాగు వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేయవద్దని, విత్తనాలు తీసుకునే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. అధీకృత డీలర్ల వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని అధికారులు స్పష్టం చేశారు. ఎవరైనా నకిలీ లేదా అనధికారిక విత్తనాలు విక్రయిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

అదే విధంగా, ప్రభుత్వం నిషేధించిన పారక్వాట్ డైక్లోరైడ్ కలుపు మందును కొనుగోలు చేయడం లేదా విక్రయించడం చట్టవిరుద్ధమని తెలిపారు.

ఇకపై యూరియా కొనుగోలు పూర్తిగా మొబైల్ యాప్ ద్వారా మాత్రమే నిర్వహించబడుతుందని, నేరుగా పంపిణీ ఉండదని రైతులకు తెలియజేశారు. రైతులు తమ మొబైల్ నంబర్‌తో యాప్‌లో నమోదు చేసుకుని సులభంగా యూరియా బుకింగ్ చేసుకోవచ్చని చెప్పారు.



అలాగే జిల్లాలోని ఎరువుల దుకాణాల్లో ఉన్న యూరియా నిల్వలను కూడా యాప్ ద్వారా తెలుసుకునే సౌకర్యం ఉందని వివరించారు.

పంట మార్పిడి ప్రాముఖ్యతను కూడా రైతులకు వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంలో రైతులు తమ వివరాలను నమోదు చేసుకుని ప్రత్యేక గుర్తింపు సంఖ్య పొందాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ చి. ప్రభాకర్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీ డి. శ్రీధర్, ఉప సర్పంచ్ సీతారామ్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి బీ ఆర్ ఎస్‌లోకి 30 కుటుంబాల చేరిక

పెద్ద శంకరంపేట్: విజన్ ఆంధ్ర : హరీష్ రావు ఆధ్వర్యంలో కోకాపేట్‌లోని ఆయన నివాసంలో జరిగిన కార్యక్రమంలో మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం శివయ్యపల్లి గ్రామానికి చెందిన దాదాపు 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరాయి. చేరిన వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసపూరిత రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. గ్రామ స్థాయిలో నాయకులు రౌడీయిజం, గుండాయిజానికి పాల్పడుతున్నారని విమర్శిస్తూ, ఆ పార్టీపై విరక్తి చెంది ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని నమ్మి, కే. చంద్రశేఖర్ రావు, కేటీఆర్, హరీష్ రావు, భూపాల్ రెడ్డి నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్‌కు పోటీ చేసిన చిలకముక్కు మల్లేశం, వార్డ్ సభ్యులు చిలకముక్కు వెంకటేశం, దండు నర్సింలు, దండు చంద్రయ్య, కుక్కల బేత్తయ్య, కొంపల్లి ప్రవీణ్, కొంపల్లి రత్నయ్య, రాములు తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. వారితో పాటు మాజీ ఎంపీపీ



జంగం శ్రీనివాస్, మాజీ రైతుబంధు సురేష్ గౌడ్, బూత్కూరి సుభాష్, మాజీ ఎంపీటీసీ దత్తు, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ అంజయ్య, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కుక్కల అంజయ్య, దండు శ్రీనివాస్, చిన్నకట్ట మల్లేశం, కుక్కల సాయిలు, చంద్రకాంత్, దుర్గయ్య, జహంగీర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను తనిఖీ చేసిన మెదక్ పీడీ మాణిక్యం

ందోల్ ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన మెదక్ పీడీ మాణిక్యం. అనంతరం ఆయన పలు లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మించుకున్న నిర్మాణాలను పరిశీలించడం జరిగింది. డిఈ ప్రసన్న , ఇంచార్జ్ ఎంపీడీవో చంద్రశేఖర్ , ఏఈ అక్రమ్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి ,పలు లబ్ది దారుల నిర్మాణాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వం లోని ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నేది దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో ప్రతి పేదవానికి సొంతింటి కల నిజం చేయాలనే లక్ష్యంతో “ఇందిరమ్మ ఇళ్లు” పథకాన్ని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తోంది- ఇందిరమ్మ రాజ్య పాలన తెలంగాణ సోదర సోదరీమణులకు, అందరికీ ఆత్మగౌరవంతో కూడిన నివాసం ఉండాలన్నదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం గతంలో ఇందిరా గాంధీ పేదల కోసం ఇళ్లు నిర్మించిన స్ఫూర్తితో, నేడు మన రాష్ట్రంలో అర్హులైన



ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాం సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపున ?5 లక్షల ఆర్థిక సాయం అందించబడుతుంది అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేషారెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకిషన్, ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బసన్న గారి బలరాం, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్మ మహేష్, కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ మొదటి సంవత్సరం రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించిన దేవునిఎర్రవల్లి విద్యార్థిని

## – జానకి ప్రతిభకు అభినందనలు తెలిపిన కౌన్సిలర్, స్థానిక నేతలు

చేవెళ్ల,ఏప్రిల్ 16 :విజన్ ఆంధ్ర): కష్టపడి చదివితే పేదరికం అడ్డుకాదని దేవునిఎర్రవల్లి వార్డుకు చెందిన తూర్పతి జానకి తన ప్రతిభతో నిలబెట్టింది. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవునిఎర్రవల్లి గ్రామానికి చెందిన ఆమె, ఆమనగల్‌లోని గురుకుల కళాశాలలో బైపీసీ విభాగంలో ప్రథమ సంవత్సరం చదువుతోంది. ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా దేవునిఎర్రవల్లి కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ ఆధ్వర్యంలో వార్డు నాయకులు జానకిని అభినందించి, ఆమె తండ్రి యాదయ్యను సత్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బీఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యుడు సామ మాణిక్యరెడ్డి, వార్డు నాయకులు సామ విఠల్ రెడ్డి, సాలె శేఖర్, చీర రమేశ్, చీర శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, కరికే మహేందర్, జూలూరి నరేందర్ పాల్గొన్నారు.

## చౌటకూర్ మండల ఉద్యోగులు తహసీల్దార్‌కు వినతిపత్రం



**- మండల ఇంచార్జి తహసీల్దార్ అనుదీప్‌కు తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) నాయకులు వినతిపత్రం**

**- జిల్లా అధ్యక్షుడు జిపిఓల సంఘం సత్యనారాయణ**

చౌటకూర్ ఏప్రిల్ 17( విజన్ ఆంధ్ర) :- :- చౌటకూర్ మండలంలోని రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించి దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను, న్యాయబద్ధమైన డిమాండ్లను త్వరగా పరిష్కరించాలని కోరుతూ చౌటకూర్ మండల ఇంచార్జి తహసీల్దార్ అనుదీప్‌కు తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) నాయకులు వినతిపత్రం అందజేశారు. టీజీఈ జేఏసీ ప్రధాన డిమాండ్లలో జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్, హెల్త్ కార్డుల తక్షణ అమలు, సీపీఎస్ రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) పునరుద్ధరణ, 2004 సెప్టెంబర్ 1కు ముందు నియమితులకు ఓపీఎస్ అమలు, పెండింగ్ బిల్లులు, డీఏల విడుదల, 61 సంవత్సరాల వీఆర్ఏల సమస్యల పరిష్కారం, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, సాధారణ బదిలీలు, ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ప్రధానమైనవి. ఈ కార్యక్రమంలో ఎం. సత్యనారాయణ జి.పూల సంఘం జిల్లా అధ్యక్షుడు, ఆర్ఐ ప్రమోద్ కుమార్,బద్రి రికార్డ్ అసిస్టెంట్, నర్సింలు జూనియర్ అసిస్టెంట్, లింగం ఆర్ఐ, జిపిఓ రమేష్, ప్రవీణ్, సమీర్, మనీషా, సునీల్, అనిల్, లావణ్య, కిష్టయ్య, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- తహసీల్దార్‌కు వినతి**

నడిగూడెం, ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర): ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం నడిగూడెంలో నిరసనలు చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, జూన్ 2 నాటికి పీఆర్సీ అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను రెండు విడతల్లో చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే మే 1 నుంచి హెల్త్ కార్డు అమలు చేయాలని కోరారు. సీపీఎస్ రద్దు చేసి, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. డిమాండ్ల సాధన కోసం టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి లంచ్ అవర్స్‌లో నిరసనలు తెలిపారు. అనంతరం నడిగూడెం మండల కేంద్రంలోని ఎంఆర్ఓ కార్యాలయంలో తహసీల్దార్‌కు టీజీఈజేఏసీ తరఫున మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ అక్షర పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ముధోల్ :ఏప్రిల్ 17:విజన్ ఆంధ్ర : ముధోల్:స్థానిక శ్రీ అక్షర పాఠశాలలో గురువారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను అత్యంత ఉత్సాహంగా, ఆనందోత్సాహాల నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు గ్రాడ్యుయేషన్ గౌన్లు, టోపీలు ధరించి స్టేజీపై ఎలాంటి భయం, బెరుకు లేకుండా చక్కటి ఆంగ్లంలో తమ అనుభవాలను వ్యక్తపరిచారు. ఇంత చిన్న వయసులోనే వారిఆత్మవిశ్వాసం, వాక్చాతుర్యం అందరినీ ఆకట్టుకుని, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచింది.



అనంతరం పాఠశాల డైరెక్టర్ జారికొటి సుభాష్ మాట్లాడుతూ, “ఈ విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించి పై తరగతులకు వెళ్తున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు. రాబోయే సంవత్సరంలో క్రమశిక్షణతో చదివి, ఉన్నత మార్కులు సాధించి జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలి” అని ఆకాంక్షించారు. విద్యా సంవత్సరం పొడవునా విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలే కాకుండా నైతిక విలువలు, క్రమశిక్షణ నేర్పుతూ వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరినీ అలరించాయి. గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందుకున్న చిన్నారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాయికుమార్, అకడమిక్ డైరెక్టర్ మధు షిండే, సంతోష్, మహేందర్‌లతో పాటు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ రాజయ్య చిల్లర రాజకీయాలు మానుకోవాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 17, (విజన్ ఆంధ్ర) : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ చిల్లర రాజకీయాలు మానుకొని బిఆర్ఎస్ ను బూతు స్థాయిలో బలోపేతానికి కృషి చేయాలని బిఆర్ఎస్ సీనియర్ నేతలు కేశిరెడ్డి రాకేష్ రెడ్డి, జనగాం యాదగిరి, ఇల్లందుల సుదర్శన్ అన్నారు. శుక్రవారం చిల్పూరు మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గురువారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కేశిరెడ్డి రాకేష్ రెడ్డి, జనగాం యాదగిరి, రంగు హరీష్ గౌడ్ లను మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఆదేశాల మేరకు సస్పెండ్ చేస్తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పని చేస్తున్నామని చావైనా రేవైనా బిఆర్ఎస్ పార్టీని వీడేది లేదని అన్నారు. రాజయ్య ఇలాంటి ఒంటెద్దు పోకడ తగ్గించుకుంటే మంచిదని సూచించారు. అధికార పార్టీ నేతలు అనేక రకాలుగా ఇబ్బందుల పాలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్న తట్టుకొని బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తున్నామని అన్నారు. పార్టీలోకి నాయకులు వస్తూ పోతూ ఉంటారు కానీ అసలు సిసలైె కరడుగట్టిన కార్యకర్తలం బిఆర్ఎస్ లో ఉంటూ కేసిఆర్, కేటిఆర్ నాయకత్వంలో పనిచేస్తామని పేర్కొన్నారు. రాజయ్య వ్యక్తిగత స్వార్థంతో అధికార దాహం తీర్చుకోవడానికే బిఆర్ఎస్ లో చేరారు తప్పా పార్టీపై ప్రేమతో కాదని తెలిపారు. కూట్లో రాయి తీయలేనోడు ఏట్లో రాయి తీస్తా అన్నచందంగా ఉందని, ప్రస్తుతం బిఆర్ఎస్ లో తన స్థానమేంటో పరిశీలన చేసుకోవాలని సూచించారు. రాజయ్య గ్రూపు రాజకీయాలు ఇకనైనా మానుకొని బిఆర్ఎస్ ను బలోపేతం చేసే దిశగా శ్రద్ధ వహించాలని అన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ భూర్ల రాజేశ్వర్, బిఆర్ఎస్ నేతలు పుట్ట బాపురెడ్డి, గుంపుల రవీందర్ రెడ్డి, భూర్ల విష్ణు మూర్తి, తాళ్లపల్లి క్రాంతి, శాగ వెంకటేశ్వర్లు, పెద్ది రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న అధికారులు

**-జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్**

కొత్తగూడెం మార్చ్ 17 (విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజాస్వామ్య వ్యవస్థ కుప్పకూలిందని,కొందరు అధికారులు తమ బాధ్యతను విస్మరించి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జిల్లాలోని వివిధ ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు అనేకమార్లు అర్జీలు సమర్పించినా,ఒక్క సమస్య కూడా పరిష్కారానికి నోచుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. ప్రజావాణి వంటి కార్యక్రమాలు కేవలం అర్జీలు తీసుకోవడానికే పరిమితమయ్యాయని,క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలు తీర్చే నాథుడే కరువయ్యారని విమర్శించారు. నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు

ప్రజాస్వామ్యం అంటే కార్యాలయాల చుట్టూ తిరగడమేనా సామాన్యుడు తన హక్కుల కోసం కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరగాలా జవాబుదారీతనం ఎక్కడ ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ,ప్రజల సమస్యలను గాలికొదిలేసే అధికారులపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనీ ప్రభుత్వ యంత్రాంగం నిద్ర వీడి ప్రజాస్వామ్య పద్ధతిలో మేము చేస్తున్న విజ్ఞప్తులను బలహీనతగా భావించవద్దనీ ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి,పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను యుద్ధప్రతిపాదికన పరిష్కరించాలి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రజల గొంతుకగా మారి కలెక్టరేట్‌ను ముట్టడించడానికి కూడా వెనకాడం అని ఆయన హెచ్చరించారు.



## డాక్టర్ రాజయ్య చిల్లర రాజకీయాలు మానుకోవాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 17, (విజన్ ఆంధ్ర) : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య చిల్లర రాజకీయాలు మానుకొని బిఆర్ఎస్ ను బూతు స్థాయిలో బలోపేతానికి కృషి చేయాలని బిఆర్ఎస్ సీనియర్ నేతలు కేశిరెడ్డి రాకేష్ రెడ్డి, జనగాం యాదగిరి, ఇల్లందుల సుదర్శన్ అన్నారు. శుక్రవారం చిల్పూరు మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గురువారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కేశిరెడ్డి రాకేష్ రెడ్డి, జనగాం యాదగిరి, రంగు హరీష్ గౌడ్ లను మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఆదేశాల మేరకు సస్పెండ్ చేస్తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పని చేస్తున్నామని చావైనా రేవైనా బిఆర్ఎస్ పార్టీని వీడేది లేదని అన్నారు. రాజయ్య ఇలాంటి ఒంటెద్దు పోకడ తగ్గించుకుంటే మంచిదని సూచించారు. అధికార పార్టీ నేతలు అనేక రకాలుగా ఇబ్బందుల పాలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్న తట్టుకొని బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తున్నామని అన్నారు. పార్టీలోకి నాయకులు వస్తూ పోతూ ఉంటారు కానీ అసలు సిసలైె కరడుగట్టిన కార్యకర్తలం బిఆర్ఎస్ లో ఉంటూ కేసిఆర్, కేటిఆర్ నాయకత్వంలో పనిచేస్తామని పేర్కొన్నారు. రాజయ్య వ్యక్తిగత స్వార్థంతో అధికార దాహం తీర్చుకోవడానికే బిఆర్ఎస్ లో చేరారు తప్పా పార్టీపై ప్రేమతో కాదని తెలిపారు. కూట్లో రాయి తీయలేనోడు ఏట్లో రాయి తీస్తా అన్నచందంగా ఉందని, ప్రస్తుతం బిఆర్ఎస్ లో తన స్థానమేంటో పరిశీలన చేసుకోవాలని సూచించారు. రాజయ్య గ్రూపు రాజకీయాలు ఇకనైనా మానుకొని బిఆర్ఎస్ ను బలోపేతం చేసే దిశగా శ్రద్ధ వహించాలని అన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ భూర్ల రాజేశ్వర్, బిఆర్ఎస్ నేతలు పుట్ట బాపురెడ్డి, గుంపుల రవీందర్ రెడ్డి, భూర్ల విష్ణు మూర్తి, తాళ్లపల్లి క్రాంతి, శాగ వెంకటేశ్వర్లు, పెద్ది రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- టీచర్స్ డ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) పిలుపులో
- న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి
- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్
- మధ్యాహ్న భోజన విరామ సమయంలో అధికారులకు వినతిపత్రాలు
- పుల్కల్ మండల తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించిన



చౌటకూర్ ఏప్రిల్ 17 ( విజన్ ఆంధ్ర) :- ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ రోజు తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ డ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) పిలుపులో భాగంగా పుల్కల్ మండల తహసీల్దార్ గారికి వినతిపత్రం అందించడం జరిగిందని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా టీజీఈజేఏసీ ప్రకటించిన కార్యచరణలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో పుల్కల్ మండల తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. టీజీఈ జేఏసీ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళిన అనేక సమస్యలలో కొన్ని సమస్యలు పరిష్కారమైనప్పటికీ ఇంకా అనేక సమస్యలు, నేటికి పెండింగ్‌లోనే ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. జూన్ 2వ తేదీ నాటికి ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మండల ప్రతినిధులు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2026 జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలుతో పాటు పెండింగులో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ జారీ చేసి తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ వేసి తర్వాత నియామకమైన ఉద్యోగులకు వెంటనే ఓపీఎస్ విధానమును అమలు చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసుల ఉద్యోగ నియామక సమస్యను సత్వరం పరిష్కరించాలని కోరారు. అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. త్వరలో జనాభా లెక్కల కార్యక్రమం ఉన్నందున ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బి. లక్ష్మీనారాయణ పిఆర్ టియు టీఎస్ పుల్కల్ మండల అధ్యక్షులు,బి.రామక్రిష్ణ పిఆర్ టియు పుల్కల్ మండల అధ్యక్షులు,జి ప్రహ్లాద్, పిఆర్ టియు టీఎస్ ప్రధాన కార్యదర్శి,ఎం నవీన్ పిఆర్ టియు పుల్కల్ మండల ప్రధాన కార్యదర్శి,కె. శ్రీనివాసాచారి,ఎ బాలరాజ్,కె స్వప్న,నర్సిములు, రఘునాథ్ రెడ్డి, అనిల్ ఇతర ఉపాధ్యాయులు మరియు ఇతర డిపార్ట్మెంట్ కు సంబంధించిన ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సార్ మ్యాపింగ్‌పై బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం



చౌటకూర్ ఏప్రిల్ 17( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండల కేంద్రంలో శుక్రవారం రోజులు తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలకు ఎస్సార్ మ్యాపింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సార్‌కు మ్యాచింగ్ అయిన వారి కుటుంబ సభ్యులు, ముఖ్యంగా కొడుకు, కూతురు, మనవడు, మనవరాలు తదితర కుటుంబ సభ్యుల వివరాలను మ్యాపింగ్‌లో నమోదు చేయాలని శిక్షణలో సూచించారు. శిక్షకులు గోపికృష్ణ కార్యక్రమాన్ని ప్రారంభించి బిఎల్ఓలకు విధివిధానాలపై అవగాహన కల్పించారు. మ్యాపింగ్ ప్రక్రియను ఖచ్చితంగా నిర్వహించాలని, ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ అనుదీప్, ఆర్ఐ ప్రమోద్ కుమార్, జీపీఓ సత్యనారాయణతో పాటు మండలంలోని బిఎల్ఓలు పాల్గొన్నారు. అధికారులు శిక్షణలో పాల్గొన్న వారికి సందేహాలను నివృత్తి చేస్తూ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

## ఎస్సీ యాక్షన్ ప్లాన్ 'పాడి గేదెల పథకం' దరఖాస్తు గడువు పొడిగింపు

మల్హర్, ఏప్రిల్ 16 విజన్ ఆంధ్ర : జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి అమలు చేస్తున్న ఎస్సీ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 'పాడి గేదెల పథకం' దరఖాస్తు గడువును పొడిగించినట్లు ఇంచార్జి ఎంపిడిఓ శ్రీరామ్మూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులు ఈ నెల (ఏప్రిల్) 16వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎస్ట్రస్ట్ర.స్ట్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అనంతరం ఆ దరఖాస్తు ఫారంతో పాటు అవసరమైన ధృవీకరణ పత్రాలను జతచేసి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అర్హులైన ఎస్సీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏప్రిల్ 23వ తేదీలోపు దరఖాస్తులు అందజేయాలన్నారు.

# మండలంలో వైరా ఎమ్మెల్యే విస్తృత పర్యటన

**- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే...**



కారేపల్లి,ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర) గత ప్రభుత్వం అప్పులు చేసినా.. ఆ అప్పులను తీరుస్తూ అభివృద్ధి సంక్షేమంలో వెనకడుగువేయకుండా గ్రామాలను ఆదర్శంగా తీర్చి దిద్దుతున్నామని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని మాదారం గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నదని,ప్రభుత్వానికి నష్టం వస్తున్నారైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో రూ.2400కు క్వింటాల్ మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.యాసంగిలో మొక్కజొన్న సాగువిస్తీర్ణం గణనీయంగా ఉన్నప్పటికీ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.ప్రతీ రైతు మొక్కజొన్నలో తేమ శాతం లేకుండా కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొచ్చి అమ్ముకోవాలని సూచించారు. అనంతరం గాదెపాడు గ్రామంలో సిసి రోడ్డు ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తాసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ శ్రీనివాసరావు,వ్యవసాయ శాఖ అధికారి బట్టు అశోక్ కుమార్,సీఐ నూనావత్ సాగర్,ఎస్ఐ బైరు గోపి,విద్యుత్ ఏఈ వెంకన్న,కాంగ్రెస్ పార్టీ జిల్లామహిళా నాయకురాలు పగడాల మంజుల,ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు,సొసైటీ మాజీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,దిశా కమిటీ సభ్యురాలు ధరవత్ హేమలత,కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య,ఉమాశంకర్,సర్పంచుల సంఘం అధ్యక్షులు రంజిత్ కుమార్ మాదారం,కొత్తతండా,కారేపల్లి, భాగ్యనగర్ తండా సర్పంచ్ అజ్మీరా ఉమా,ధారావత్ మంగీలాల్,మేదరి ప్రతాప్,హీరాలాల్ తో పాటు వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు,మండల,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మంచి నీళ్లు దొరకని గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం.....

**- ముడుపుల మత్తులో ఆబ్కారి శాఖ......**

**- కేవీపీస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను.....**



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్17(విజన్ ఆంధ్ర); అనుముల మండల కేంద్రములో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను మాట్లాడుతూ హాలియా సర్కిల్ లో ఉన్న అన్ని గ్రామాలలో మద్యం ఏరులై పారుతున్నా పర్యవేక్షణ మరిచి ఆబ్కారీ శాఖ అధికారులు మాత్రం ముడుపుల కోసం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నా కొన్ని సందర్భాల్లో కల్తీ మద్యం దొరికినా వైన్స్ షాపుల యాజమాన్యానికి తలొగ్గి వారు ఇచ్చే ముడుపుల కోసం కక్కుర్తి పడి డబ్బులను వెనకేసుకుంటున్నారని అంతర్గతంగా,బాహాటంగా చర్చ జరుగుతున్నప్పటికీ ఆబ్కారీ శాఖ అధికారులు మాత్రం మాకేం సంబంధం లేదు అన్నట్లు వ్యవహరిస్తున్నారని,అలాగే దసరా పండుగ సందర్భంగా హాలియా సర్కిల్ లో ఉన్న అన్ని బెల్ట్ షాపుల దగ్గర ఒక వెయ్యి నుండి రెండు,మూడు వేల రూపాయలు వసూలు చేస్తున్నారని,గ్రామాలలో రైడింగ్ పేరుతో ధనర్జినే ధ్యేయంగా బాధితుల వద్ద ముక్కు పిండి వేల రూపాయలు వసూలు చేస్తున్నారని,తక్షణమే ఆబ్కారీ శాఖ అధికారులు వైన్స్ పర్మిట్ రూమ్లల్లో కనీస వసతులు లేవని మరియు పర్మిషన్ లేని పర్మిట్ రూమ్లను సీజ్ చేయాలని,గ్రామాలలో బెల్ట్ షాప్ యజమానులు ప్రతి క్వార్టర్ పైన 30నుండి 50 రూపాయలు ఎక్కువ వసూలు చేస్తున్నారని,రాత్రి వేలల్లో అర్ధరాత్రి వరకు మద్యం అమ్ముతున్నారని పేద ప్రజలు, యువకులు మద్యానికి బానిసలై,అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు,జిల్లా కలెక్టర్,ఆబ్కారీ శాఖ సూపరింటెండెంట్ గారిని కలిసి త్వరలో పూర్తి వివరాలు అందజేస్తామని తెలియజేశారు.ఈకార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీను,జిల్లా కమిటీ సభ్యులు దొంతల నాగార్జున,దోరేపల్లి మల్లయ్య,మేకల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో గంజాయి దందాలను అరికట్టాలి

అక్కన్నపేట ఏప్రిల్ 17 విజయన్ ఆంధ్ర : హుస్నాబాద్ నియోజక వర్గంలో గంజాయి విక్రయాలు విపరీతంగా పెరుగుతున్నాయని పివైఎల్ జాతీయ కార్యదర్శి బానోత్ సంతోష్ నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, గంజాయి విక్రయాల కారణంగా యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందన్నారు.

గంజాయి స్మగ్లర్లపై స్థానిక పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గంజాయి వ్యతిరేకంగా మహిళా సంఘాలు, సామాజిక కార్యకర్తలు చేస్తున్న ఆందోళనలను పోలీసులు పట్టించుకోకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో కొంతమంది ప్రభావశీలులు ఉన్నారనే అనుమానాలు వ్యక్తం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం వెంటనే స్పందించి, మత్తు పదార్థాల విక్రయదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గంజాయి స్మగ్లర్లకు సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు తమ విధానాలు మార్చుకోవాలని హెచ్చరించారు.

విద్యార్థులు, యువత భవిష్యత్తును కాపాడేందుకు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. పోలీసులు వెంటనే స్పందించి, గంజాయి సరఫరాదారులు మరియు చిల్లర విక్రేతలపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని బానోత్ సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి

## - కొయ్యూరు ఎస్ఐ రజన్ కుమార్

మల్హర్ , ఏప్రిల్ 17 విజన్ ఆంధ్ర : 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా కొయ్యూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ-2 రజన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతా నిబంధనలపై డ్రైవర్లకు దిశానిర్దేశం చేశారు. 108

జిల్లా మేనేజర్ రాజు నాయక్ సూచనల మేరకు 108 సిబ్బంది ఈఏంటీ శ్రీకాంత్, పైలెట్ జీవన్ రెడ్డిలు హాజరై 'గోల్డెన్ అవర్' ప్రాముఖ్యతను వివరించారు. ప్రమాదం జరిగిన మొదటి గంట (గోల్డెన్ అవర్)లో బాధితులకు అందించే ప్రథమ చికిత్స వారి ప్రాణాలను ఎలా కాపాడుతుందో డెమో ద్వారా చూపించారు. అదేవిధంగా, ప్రస్తుత వేసవి కాలం దృష్ట్యా వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రయాణికుల భద్రతతో పాటు డ్రైవర్లు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు మరియు పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# మద్దులపల్లిలో చలివేంద్రం ప్రారంభం

మహాదేవపూర్ ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల సమీపంలో గ్రామ సర్పంచి ఎల్పుల సరిత చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులకు, ప్రయాణికులకు నీటిని అందజేశారు. వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచి తెలిపారు. వివిధ గ్రామాలకు వెళ్లే వారికి నీటి ఎద్దడి సమస్యను తగ్గించడంలో ఇది సహాయపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి స్వాతి, ఉపాధ్యాయులు సదయ్య,మాజీ సర్పంచ్ సునీత సురేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జాగ్రత్తగా డ్రైవ్ చేయండి, సురక్షితంగా గమ్యానికి చేరుకోండి

## - ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్




జన్నారం, ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర) : జాగ్రత్తగా డ్రైవ్ చేసి సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని జన్నారం ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్ సూచించా రు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్ర వారం రోజున మండలకేంద్రంలోని జ్యోతి గార్డెన్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని ఆటో, జీపు డ్రైవర్ లతో పాటు రాజకీయ నాయకులకు, ప్రజలకు రోడ్ భద్రతాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఎస్ఐ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ రోడ్లపై ప్రమాదాలు జరగడాని కి ప్రధాన కారణం రోడ్డు నియమాలను పాటించ కుండా అతివేగంగా వెళ్లడం, మద్యం సేవించి వా హనాలను నడపడం కారణమైతే హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలను సిట్ బెల్ట్ లేకుండా కార్లు నడ పడం వంటి చర్యల ములంగా ప్రమాదాలు జరిగిన ప్పుడు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను పాటించి జాగ్రత్తగా వాహనాలను నడిపితే ప్రమాదాలను నివారించవ చ్చని ఆయన తెలిపారు. ఆటోల్లో స్కూల్ పిల్లలను స్కూల్ కు తీసుకవెళ్లేటప్పుడు గాని తిరిగి తీసుకవ చ్చేటప్పుడు గాని కొంచెం ఆలస్యం అయిన నెమ్మ దిగా వెళ్లాలని పరిమితికి మించకుండా వెళ్లాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి వాహనదారు డు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలు కలిగి వుండా లని లేనియెడల వాహనాలను సీజ్ చేయడం జరు గుతుందని హెచ్చరించారు.డ్రైవింగ్ లైసెన్స్ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకవస్తే తన వంతు కృషి చేస్తానని తెలిపారు.అదేవిధంగా రోడ్డుపై ఎక్కడైనా ప్రమాదం జరిగినట్లు కనబడితే మనకెందుకు లే అని అనుకో కుండా మానవతా ధృపంతో వెంటనే పోలీసులకు గాని 108 కి గాని ఫోన్ చేస్తే వారి ప్రాణాలను కపడి నవారైతారని తెలిపారు.అనంతరంప్రతి ఒక్కరితో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పోనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, ఉపస ర్పంచ్ అప్పాల జలపతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురా లు ఉమాశ్రీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నా రు.

# తెలంగాణ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే సహించం

## - మిర్యాల వెంకటేశ్వర్లు



పెన్ పహాడ్, ఏప్రిల్ 17 ( విజన్ ఆంధ్ర) : పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్రంపై బీజేపీ ఎంపీ భారత్-పాకిస్థాన్ వ్యతిరేక ధోరణితో చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయమైనవని బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ అత్యున్నత సభలో తెలంగాణను అవమానించేలా మాట్లాడటం అక్షంతవ్యమైన నేరమని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు మూడు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలను కించపరచడమేనని ఆయన మండిపడ్డారు. బీజేపీ నాయకత్వం తక్షణమే తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో బీజేపీకి పుట్టగతులు ఉండవని, ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అన్నదేవ వెంకన్న, అన్నదేవరి సతీష్, గడ్డ వెంకన్న, బెల్లంకొండ వెంకన్న, కృష్ణచారి పాల్గొన్నారు.

# రైతు బీమా చెక్కు అందజేత

## మండల ఇంచార్జ్ : రావుల గంగా రెడ్డి



ముధోల్ :ఏప్రిల్ 17:విజన్ ఆంధ్ర : ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో ఇటీవల మరణించిన రైతు కుటుంబానికి 5 లక్షల రూపాయల రైతు బీమా చెక్కును మండల కాంగ్రెస్ ఇంచార్జ్ రావుల గంగారెడ్డి అందజేశారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి అనేక పథకాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో, మరణించిన రైతు సతీమణి రాజమణికి చెక్కును అందజేస్తూ, రైతు బీమా కుటుంబాలకు అండగా నిలుస్తుందని గంగారెడ్డి పేర్కొన్నారు. ఈ ఆర్థిక సహాయం కష్టకాలంలో కుటుంబానికి కొంత ఊరటనిస్తుందని ఆయన తెలిపారు.

రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఆయన గుర్తుచేశారు. ఈ కేంద్రాల ద్వారా రైతులు తమ ఉత్పత్తులను నేరుగా ప్రభుత్వానికి విక్రయించుకోవచ్చని వివరించారు.

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతోందని గంగారెడ్డి వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని రూపొందించబడుతున్నాయని ఆయన అన్నారు.

అర్హులైన ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పథకాల గురించి పూర్తి సమాచారం తెలుసుకొని, వాటి ప్రయోజనాలను పొందాలని సూచించారు.



## హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారిపై అండర్‌పాస్‌ల ఏర్పాటు కోరుతూ వినతి

చేవెళ్ళ,ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర): ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చోట అండర్‌పాస్‌లు ఏర్పాటు చేయాలని అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. హైదరాబాద్ – బీజాపూర్ జాతీయ రహదారి పరిధిలో అవసరమున్న ప్రాంతాల్లో అండర్‌పాస్‌ల ఏర్పాటుపై ఢిల్లీలో ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు చేవెళ్ల కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి చర్చించి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమస్యలను వివరించిన నాయకులు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు చేపట్టేలా చూడాలని కోరారు. ప్రమాదాల నివారణతో పాటు గ్రామాల మధ్య అనుసంధానం మెరుగుపడేందుకు అండర్‌పాస్‌లు కీలకమని వారు తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

## కేజీబీవీ పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన తహసీల్దార్

**- కె రవి కుమార్**





మల్హర్, ఏప్రిల్ 17 విజన్ ఆంధ్ర : మండలంలోని దుబ్బపేట గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని తహసీల్దార్ కె. రవి కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని వంటగదిని సందర్శించి, అక్కడ నిల్వ ఉంచిన కూరగాయలు, వంట సామాగ్రి నాణ్యతను నిశితంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఏ విషయంలోనూ నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి పాఠశాలలో వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీశారు. వసతుల కల్పనపై విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ టీచర్(సువర్ణ) కు ఘన సన్మానం

కారేపల్లి ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర) బిక్యాతండా ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘకాలం పాటు టీచర్ గా పనిచేసిన సువర్ణను శుక్రవారం ఘనంగా సత్కరించారు.మండల పరిధిలోని బీక్యాతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేసి పదవీ విరమణ పొందిన కర్నాటి సువర్ణను పూర్వ,ప్రస్తుత విద్యార్థులు,గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.రైల్వే గేట్ వద్దకు చేరుకున్న ఉపాధ్యాయురాలు సువర్ణ–మాధవరావు దంపతులకు ఘన స్వాగతం పలికారు.అనంతరం పాఠశాల వరకు విద్యార్థులు పూలు చల్లుతూ ర్యాలీగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..సుదీర్ఘ కాలం పాటు సింగరేణి మండలంలో ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న సువర్ణ– మాధవరావు దంపతులు ఎంతోమంది పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి,గ్రామ పెద్దలు అజ్మీర బిచ్చ నాయక్,గ్రామస్తులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రమాదం జరిగిన మొదటి గంటలోనే ప్రథమ చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడొచ్చు

## హుస్నాబాద్ ఏసీపీ సదానందం



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 17 : రోడ్డు ప్రమాదం జరిగిన మొదటి గంట(గోల్డెన్ అవర్) అత్యంత కీలకమని,ఆ సమయంలో అందించే సరైన ప్రథమ చికిత్స మనిషి ప్రాణాన్ని నిలబెడుతుందని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఏసీపీ సదానందం పేర్కొన్నారు. ఈ సందర్భంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా ప్రజలకు, ఆటో డ్రైవర్స్,అంబులెన్స్ డ్రైవర్లు మరియు వాలంటీర్లకు ప్రథమ చికిత్సపై హుస్నాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఏసీపీ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన మొదటి 60 నిమిషాల్లో బాధితుడికి సరైన వైద్య సాయం అందితే ప్రాణాపాయం నుంచి తప్పించుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రమాదం జరిగినప్పుడు వెంటనే 108 కి కాల్ చేసి బాధితులను ఆసుపత్రికి తరలించాలని, అంబులెన్సు వచ్చేలోగ ప్రథమ చికిత్స అందించాలని, అంబులెన్సు డ్రైవర్స్ కి కూడా ప్రాథమిక వైద్య మెళకువలు తెలిసి ఉండాలని సూచించారు. రక్తస్రావాన్ని అరికట్టడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటే సి.పి.ఆర్ చేయడం వంటి అంశాలపై డ్రైవర్లకు, వాలంటీర్లకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. వాలంటీర్ల సేవలు ప్రమాదం జరిగిన వెంటనే స్పందించే వాలంటీర్లు బాధితులకు భరోసా కల్పిస్తూ, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అంబులెన్స్ సకాలంలో చేరుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీను ,ఎస్ఐలక్ష్మారెడ్డి,ట్రాఫిక్ వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సమస్యలు పట్టని వ్యవసాయ శాఖ





దౌల్తాబాద్, ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర): మండల వ్యవసాయ శాఖ పనితీరు రోజురోజుకూ దిగజారిపోతుండడంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తిర్మలాపూర్, ముబారాస్‌పూర్ క్లస్టర్లలో వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో లేకపోవడం, సమస్యలను పట్టించుకోకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

వ్యవసాయ శాఖ అధికారులు "నిమ్మకు నీరెత్తినట్టు" వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. పీఎం కిసాన్, రైతు భరోసా, రైతు బీమా వంటి ప్రభుత్వ పథకాల అమలు సక్రమంగా జరగకపోవడంతో అర్హులైన రైతులు లబ్ధి కోల్పోతున్న పరిస్థితి నెలకొంది.

**– ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధికారిక వివరాలు**

వ్యవసాయ అధికారుల వద్ద ఉండాల్సిన అధికారిక ఫోన్ నంబర్లు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉండటం రైతుల్లో ఆందోళన కలిగిస్తోంది. దీనివల్ల రైతుల వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ ఖాతాల వివరాలు భద్రత కోల్పోయే ప్రమాదం ఉందని పలువురు అంటున్నారు.

**– అప్డేట్ కాని పీఎం కిసాన్ జాబితాలు**

గత రెండేళ్లుగా పీఎం కిసాన్ లబ్ధిదారుల జాబితా అప్డేట్ చేయకపోవడం వల్ల కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు నమోదు కావడం లేదని రైతులు వాపోతున్నారు. ఎన్నిసార్లు కార్యాలయానికి వెళ్లినా స్పందన లేదని చెబుతున్నారు.

**– రైతు వేదికల వద్దే జీవ ఎరువులు**

ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాల్సిన జీవ ఎరువులు, వేప నూనె రైతులకు అందకుండానే రైతు వేదికల వద్ద నిల్వ ఉండటం విమర్శలకు తావిస్తోంది. సీజన్ ముగిసేలోపు పంపిణీ చేయకపోతే పంటలకు నష్టం తప్పదని రైతులు అంటున్నారు.

**రైతుల ఆవేదన** ముబారాస్‌పూర్ గ్రామానికి చెందిన రైతు కోటి రాజు మాట్లాడుతూ... "పీఎం కిసాన్ కోసం సంవత్సరం క్రితం దరఖాస్తు చేసుకున్నాను. నాలుగు సార్లు పత్రాలు సమర్పించినా నా పేరు జాబితాలో చేర్చలేదు. అధికారులపై చర్యలు తీసుకోవాలి" అని కోరారు.

**అదే గ్రామానికి చెందిన బొక్క శ్యామల మాట్లాడుతూ,** "నేను దివ్యాంగురాలిని. రెండేళ్ల క్రితం దరఖాస్తు చేసుకున్నాను. పలుమార్లు పత్రాలు ఇచ్చినా ఇప్పటికీ డబ్బులు రావడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**–ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలి**

వ్యవసాయ శాఖలో నెలకొన్న నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతులకు సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రైతులు నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

**-- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి**



మునగాల ఏప్రిల్17 (విజన్ ఆంధ్ర) : రైతులు పండించిన ధాన్యాన్ని సరైన ప్రమాణాలతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలో మునగాల సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమ శాతం నియంత్రణలో ఉండేలా, తాలు లేకుండా, మలినాలు లేకుండా, శుభ్రంగా ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే కేంద్రాలకు తీసుకురావాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (మీరా) పొందేందుకు రైతులు నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. తేమ శాతం17 లోపు ఉండే విధంగా చూసుకోవాలని, తడిగా లేదా మిశ్రమ ధాన్యం తీసుకువస్తే తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.రైతులు ముందుగానే ధాన్యాన్ని శుభ్రపరచి, కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ఎలాంటి ఇబ్బందులు లేకుండా విక్రయం పూర్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కాంటాలు వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. అధికారులు అందుబాటులో ఉంటూ రైతులకు సహకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.రాజు, ఆకుపాముల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మహిత, సెంటర్ నిర్వాహకులు గోపి, గ్రామ రైతులు పాల్గొన్నారు...

# బెల్లంపల్లిలో నిషేధిత ప్లాస్టిక్‌పై కఠిన చర్యలు

బెల్లంపల్లి ఏప్రిల్ 17 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేందుకు మున్సిపల్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. పట్టణంలోని పలు ప్లాస్టిక్ విక్రయ దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు, 120 మైక్రాన్లకు లోపు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించారు. ఈ దాడుల్లో భాగంగా సుమారు 40 కిలోల నిషేధిత ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన దుకాణ యజమానులపై మొత్తం రూ.16,000 జరిమానా విధించారు. ఇకపై కూడా నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలు లేదా వినియోగం కొనసాగిస్తే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే హానులను గుర్తించి, ప్రజలు మరియు వ్యాపారులు పూర్తిగా ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలని అధికారులు సూచించారు. పర్యావరణానికి మేలు చేసే ప్రత్యామ్నాయాలైన కాగితం, బట్ట సంచులు వాడాలని సూచించారు. ఈ దాడుల్లో మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్, ఇంజినీరింగ్ విభాగం సంతోష్, వార్డ్ ఆఫీసర్ పురుషోత్తం తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సార్ మ్యాపింగ్‌పై బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం



చౌటకూర్ ఏప్రిల్ 17( విజన్ ఆంధ్ర) : చౌటకూర్ మండల కేంద్రంలో శుక్రవారం రోజులు తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలకు ఎస్సార్ మ్యాపింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సార్‌కు మ్యాచింగ్ అయిన వారి కుటుంబ సభ్యులు, ముఖ్యంగా కొడుకు, కూతురు, మనవడు, మనవరాలు తదితర కుటుంబ సభ్యుల వివరాలను మ్యాపింగ్‌లో నమోదు చేయాలని శిక్షణలో సూచించారు. శిక్షకులు గోపికృష్ణ కార్యక్రమాన్ని ప్రారంభించి బిఎల్ఓలకు విధివిధానాలపై అవగాహన కల్పించారు. మ్యాపింగ్ ప్రక్రియను ఖచ్చితంగా నిర్వహించాలని, ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ అనుదీప్, ఆర్ఐ ప్రమోద్ కుమార్, జీపీఓ సత్యనారాయణతో పాటు మండలంలోని బిఎల్ఓలు పాల్గొన్నారు. అధికారులు శిక్షణలో పాల్గొన్న వారికి సందేహాలను నివృత్తి చేస్తూ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

# దళిత రత్న అవార్డు గ్రహీత ఇటికెల బిక్షపతికి సన్మానం



చేవెళ్ల,ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర): ఇటికెల బిక్షపతి సమాజ సేవలో నాలుగు దశాబ్దాలుగా కృషి చేస్తున్నారని బాబు జగ్జీవన్ రామ్ చేవెళ్ల మండల నాయకుడు మాదిగ నాగేష్ తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రవీంద్ర భారతి ఆడిటోరియంలో రాష్ట్ర మహనీయుల కమిటీ వైస్ చైర్మన్ బైరి వెంకటేష్ చేతుల మీదుగా బిక్షపతికి దళిత రత్న అవార్డు అందజేశారు. గురువారం చేవెళ్లలోని అంబేద్కర్ భవన్‌లో మాదిగ నాగేష్ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, రమాబాయి అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్, సాహు మహారాజ్ ఆశయాల కోసం ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు. ఎం.వి.ఎఫ్. ఫౌండేషన్ ద్వారా సేవలు అందిస్తూ పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో బేగరి అరుణ్ కుమార్, కొజెంకి జైపాల్, ఖానపురం రాజేష్, శ్రీనివాస్, దయాకర్, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

# పెరుగుతున్న ఎండలు, అప్రమత్తంగా లేకపోతే ప్రాణహాని!

## వడదెబ్బపై వైద్యుల హెచ్చరిక -- జాగ్రత్తలే జీవరక్షణ



నడిగూడెం, ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర): వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మండల కేంద్రంలోని పల్లె దవఖాన వైద్యాధికారి హరినాథ్ హెచ్చరించారు. ఎండల తీవ్రత పెరుగుతున్న కొద్దీ సన్ స్ట్రోక్ (వడదెబ్బ) ముప్పు కూడా పెరుగుతుందని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, వడదెబ్బకు గురైనప్పుడు వెంటనే చర్యలు తీసుకోవడం అత్యంత కీలకమని తెలిపారు. బాధితుడిని ఆలస్యం చేయకుండా నీడలోకి లేదా చల్లటి గదిలోకి తరలించి, తడి గుడ్డతో శరీరాన్ని తుడవడం, ఫ్యాన్ కింద ఉంచడం ద్వారా శరీర ఉష్ణోగ్రతను తగ్గించాలన్నారు. మెడ, చంకలు, గజ్జల వద్ద ఐస్ ప్యాక్‌లు ఉంచితే త్వరగా ఉపశమనం లభిస్తుందని వివరించారు. బాధితుడు స్పృహలో ఉంటే మాత్రమే నీరు, ఓఆర్ఎస్, కొబ్బరి నీరు లేదా మజ్జిగ వంటి ద్రవాలు ఇవ్వాలని, స్పృహ కోల్పోయిన వ్యక్తికి నోటి ద్వారా ఏదీ ఇవ్వకూడదని స్పష్టం చేశారు. బిగుతైన దుస్తులను సడలించి గాలి సరిగా తగిలేలా చూడాలని సూచించారు. అత్యధిక జ్వరం (104°F కంటే ఎక్కువ), మూర్ఛ, స్పృహ తప్పడం వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా సమీప ఆసుపత్రికి తరలించాలని హెచ్చరించారు. వడదెబ్బ మెదడు సహా కీలక అవయవాలపై శాశ్వత ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. మందుల విషయంలో ప్రత్యేక జాగ్రత్త అవసరమని, డాక్టర్ సలహా లేకుండా పారాసెటమాల్ లేదా ఆస్పిరిన్ వంటి మందులు వాడకూడదని సూచించారు. కోలుకునే సమయంలో టీ, కాఫీ, మద్యం వంటి వాటికి దూరంగా ఉండాలని, ఇవి శరీరంలో నీటి శాతాన్ని తగ్గిస్తాయని తెలిపారు.

**నివారణే ఉత్తమ మార్గం...**

ప్రజలు రోజంతా తగినంత నీరు తీసుకుంటూ డీహైడ్రేషన్‌కు గురి కాకుండా జాగ్రత్తపడాలని హరినాథ్ సూచించారు. దాహం లేకపోయినా ప్రతి గంటకు ఒకసారి నీళ్లు తాగడం అలవాటు చేసుకోవాలని చెప్పారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో బయట తిరగకపోవడం మంచిదని, లేత రంగుల, వదులైన దుస్తులు ధరించడం ద్వారా శరీరాన్ని రక్షించుకోవచ్చని తెలిపారు. ఎండలను తేలికగా తీసుకుంటే ప్రమాదం తప్పదు, జాగ్రత్తగా ఉండండి, ఆరోగ్యంగా ఉండండి!

# అస్సాం సీఎం హిమంత బిశ్వాస్ శర్మపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి,

## హిమంత బిశ్వశర్మను మళ్లీ సీఎం చెయ్యొద్దు: బోరెల్లి సురేష్

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై వివక్షపూరిత, అనుచిత వ్యాఖ్యలు చేసిన అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వాస్ శర్మపై తక్షణమే ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ (డీూకీ) రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ డిమాండ్ చేశారు. దీూకీ వ్యవస్థాపకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి గారి ఆదేశాల మేరకు ఈ రోజు ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ లో అస్సాం సీఎం పై ఫిర్యాదు చేశారు.

వారం రోజుల క్రితం అస్సాం సీఎం హిమంత బిశ్వాస్ శర్మ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గారిని ఉద్దేశించి కులవివక్షకు దారితీసే విధంగా అవమానకర వ్యాఖ్యలు చేయడం అన్యాయమని రవి అన్నారు. ఖర్గేను "పిచ్చివాడు", "పాతాళ లోకం నుంచి వచ్చినవాడు" అంటూ ఎద్దేవా చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

ఇలా కులాలు, మతాల పేరుతో విద్వేషను రెచ్చగొట్టి, ఆ పునాదులపై విద్వేష రాజకీయాలు నడపడం కొందరికి అలవాటైందని ఆయన విమర్శించారు. ఇది కేవలం ఒక నాయకుడిపై చేసిన విమర్శ మాత్రమే కాకుండా, ఒక సమాజాన్ని అవమానించే చర్యగా భావించాలన్నారు.

కులాల మధ్య భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ లాభాలు పొందాలనే ప్రయత్నం చేసే హిమంత బిశ్వాస్ శర్మలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఏఐసీసీ అధ్యక్షులు,ప్రతిపక్ష నేతపై చేసిన అవమానకర వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని, యావత్ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రవి డిమాండ్ చేశారు. అంతేకాకుండా, హిమంత బిశ్వాస్ శర్మపై అన్ని దళిత సంఘాలు, ప్రజా సంఘాలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయాలని బోరెల్లి సురేష్ పిలుపునిచ్చారు. వారితోపాటు బిఎస్ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మొగిలిగిద్ద ప్రసాద్, ఓయూ అధ్యక్షులు కల్వకుర్తి శ్రీశైలం, ఉపాధ్యక్షులు ఆరె కంటి శ్రీకాంత్ ఉన్నారు.




# 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ సేకరించండి...

తృప్తి అవుతుందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. తెలంగాణలో పండే యాసంగి ధాన్యం బాయిల్డ్ రైస్ మిల్లింగ్కు అనుకూలంగా ఉంటుందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. ఈ నేపథ్యంలో యాసంగి పంటకు సంబంధించిమొత్తం 30 ఎల్ఎంటీ బాయిల్డ్ రైస్ (5 శాతం నూకతో), 5 ఎల్ఎంటీ రా రైస్ (10 శాతం నూకతో) సరఫరా చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలియజేశారు. బాయిల్డ్ రైస్ సరఫరాకు సంబంధించి ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి చేసిన ప్రతిపాదనకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు.

? 2014–15 వర్షాకాలం పంట అదనపు లెవీ సేకరణకు సంబంధించిన రూ.1,468.94 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశంలోనే వరి ధాన్యం ఉత్పత్తి, సేకరణలో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు తాము చెల్లింపులు చేస్తున్నామని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలియజేశారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మీద ఉన్న ఒత్తిడిని గుర్తించి వెంటనే పాత బకాయిలు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.

? పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపాల నివారణకు గానూ పోషకాహార బియ్యాన్ని (ఫీ=ఖ) పాఠశాలలు, వసతిగృహాలు, ఐసీడీఎస్ల పరిధిలో పంపిణీ చేసేవారని... ఇటీవల దానిని నిలిపివేసినందున వెంటనే దానిని పునః ప్రారంభించాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ సింగ్, కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# అక్రమ పిడిఎస్ నిలువలపై సిసిఎస్ మెరుపు దాడి

నిజామాబాద్ ఏప్రిల్17:( విజన్ ఆంధ్ర ) : దళారుల ద్వారా పేదలకు పంపిణీ చేసిన ప్రభుత్వ పిడిఎస్ బియ్యాన్ని అక్రమార్గంలో కొని తరలించడానికి మెకానిక్ షెడ్డులో నిలువ ఉంచిన పిడిఎస్ బియ్యం పై నిజామాబాద్ జజూ టీం మెరుపు దాడి...

గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఖూా గారి ఆదేశాల మేరకు జజూ ఏ.సీ.పీ ఇంచార్జ్ శ్రీ మస్తాన్ ఆలి గారి సూచనల మేరకు ఇన్స్పెక్టర్ సురేష్, డి.సాయినాథ్ , ఎస్.ఐ మహేష్, సిబ్బందితో కలిసి నాలుగవ పట్టణ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మెకానిక్ షెడ్డులో పిడిఎస్ బియ్యం ఉన్నాయన్న సమాచారం మేరకు సుమారు 8.5 కింటల్స్ పిడిఎస్ బియ్యము మరియు పిడిఎస్ బియ్యం తరలించడానికి ఉపయోగించిన స్కూటీ అదుపులోకి తీసుకొని పిడిఎస్ బియ్యం తరలిస్తున్నటువంటి మీర్జా అబ్బాస్ బేగ్ ను అదుపులోకి తీసుకొని నాల్గవ టౌన్ పోలీస్ స్టేషన్ ూనూా గారికి తగు చర్య నిమిత్తం అప్పచెప్పడం జరిగింది.

# బట్వాన్‌పల్లికి నిధులు కేటాయించలేదు

## ఏకపక్షంగా నిధుల పంపిణీ చేస్తున్నారు -- సర్పంచ్ సింగతి రాజేష్

బెల్లంపల్లి ఏప్రిల్ 17 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం కన్నాల రైతువేదికలో నిర్వహించిన 99 రోజుల ప్రణాళిక మండలస్థాయి సభలో బట్వాన్‌పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ సింగతి రాజేష్ రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ హామీల అమలు, గ్రామాల అభివృద్ధి, నిధుల కేటాయింపులో జరుగుతున్న అన్యాయాలపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండున్నర సంవత్సరాల పాలన పూర్తవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పటికైనా తన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా బెల్లంపల్లి మండలంలో అభివృద్ధి నిధుల కేటాయింపులో తీవ్ర పక్షపాతం చోటుచేసుకుంటోందని ఆరోపించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ఎమ్మెల్యే విడుదల చేసిన నిధుల్లో బట్వాన్‌పల్లి గ్రామపంచాయతీకి ఒక్క పైసా కూడా మంజూరు కాలేదని ఆయన పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని, పార్టీల ఆధారంగా కాకుండా అన్ని గ్రామాలకు సమానంగా నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

శాంతిఖని గని ప్రభావిత గ్రామంగా ఉన్న బట్వాన్‌పల్లికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. జూ= (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ), ణవీఖీ (జిల్లా ఖనిజ ఫౌండేషన్ ట్రస్ట్) వంటి నిధుల్లో ఈ గ్రామానికి తక్షణమే అధిక ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు.

గ్రామాభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులు, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సౌకర్యాలు మెరుగుపర్చడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేకపోతే గ్రామ ప్రజల తరఫున మరింత పెద్ద స్థాయిలో పోరాటం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రత్నం సోము, సదువుల వెంకటరమణ, గ్రామస్తులు గోమాస వినోద్ తదితరులు పాల్గొన్నారు. సభలో పాల్గొన్న గ్రామస్తులు కూడా తమ సమస్యలను వివరించి, ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.

# అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడటానికి సిపిఆర్ అత్యంత కీలకం

## - నిజామాబాద్ పోలీస్ కమిషనర్

## 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బ్లూ కోల్ట్స్ సిబ్బంది, ఆటో డ్రైవర్లకు శిక్షణ




నిజామాబాద్ బ్యూరో, ఏప్రిల్ 17: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా, రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి మరియు ట్రాఫిక్ అవగాహన పెంపొందించడానికి నిజామాబాద్ పోలీస్ శాఖ ఏప్రిల్ 13 నుండి 18 వరకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజున, పోలీస్ కమిషనరేట్‌లోని కమాండ్ కంట్రోల్ హాల్‌లో కార్డియో పల్మనరీ రిససిటేషన్ పై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ముఖ్య అతిథిగా హాజరై బ్లూ కోల్ట్స్ సిబ్బందిని మరియు ఆటో డ్రైవర్లను ఉద్దేశించి ప్రసంగించారు.

?ప్రజలతో నిత్యం మమేకమయ్యే వారు ప్రాణరక్షణ నైపుణ్యాలను కలిగి, ఉండటం ప్రాథమిక అవసరమని కమిషనర్ పేర్కొన్నారు. గుండెపోటు లేదా రోడ్డు ప్రమాదాల సమయంలో బాధితుల ప్రాణాలను కాపాడటంలో సిపిఆర్ నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని, అయితే సమాజంలో చాలా మందికి దీని సరైన విధానంపై అవగాహన లేదని ఆయన అన్నారు. ఈ అంతరాన్ని పూరించడానికి, వైద్య నిపుణుల ద్వారా సిపిఆర్ ప్రాథమిక ప్రథమ చికిత్స మరియు అత్యవసర స్పందన వ్యూహాలపై ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహిస్తామని ప్రకటించారు. కేవలం పోలీసులు, డ్రైవర్లే కాకుండా ప్రతి పౌరుడు ఈ నైపుణ్యాలను నేర్చుకోవాలని, సమయానుకూల జోక్యం ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని ఆయన ఉద్ఘాటించారు.

?పాల్గొన్న ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) జి. బస్వారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం, ట్రాఫిక్ సీఐ ప్రసాద్, ట్రాఫిక్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ వినోద్ పాల్గొన్నారు.

?వైద్య నిపుణులు:

ఐఎంఏ (×హీూ) ప్రెసిడెంట్ డాక్టర్ విశాల్, న్యూరాలజిస్ట్ మరియు ఐఎంఏ ట్రెజరర్ డాక్టర్ రామనేశ్వర్, పీడియాట్రీషియన్ డాక్టర్ శ్రీశైలం, అనస్థీషియా నిపుణులు డాక్టర్ విఠల్ తదితరులు హాజరై శిక్షణ అందించారు. ఐటీ కోర్ సిబ్బంది మరియు ఇతర ప్రతినిధులు కూడా ఈ సదస్సులో భాగస్వాములయ్యారు.

# అరైవ్ అలైవ్' - పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

## ఎస్ ఐ ప్రసాద్......



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్17(విజన్ ఆంధ్ర);

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పెద్దవూర ఎస్ ఐ ప్రసాద్ శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమాదేవి ఆధ్వర్యంలో ప్రజలకు అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా పి హెచ్ సి డాక్టర్ల సమక్షంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ప్రథమ చికిత్స ఏ విధంగా చేయాలో తెలియజేయడమే కాకుండా గాయపడిన వ్యక్తికి సిపిఆర్ అవసరం అయినప్పుడు ఏ విధంగా చేయాలని డాక్టర్లు ప్రాక్టికల్గా చేసి చూపించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అధిక శాతం నిర్లక్ష్యం, అతివేగం,ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన లేకపోవడం వల్లే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని,ప్రతి వాహనదారుడు హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించడాన్ని తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని సూచించారు.ముఖ్యంగా యువత అతివేగంతో వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు.మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని,అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వాహనదారులు తమ వాహన పత్రాలను సక్రమంగా కలిగి ఉండాలని,ట్రిపుల్ రైడింగ్,డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగం చేయరాదని సూచించారు.గ్రామ స్థాయి రోడ్డు సేఫ్టీ కమిటీల సహకారంతో పాఠశాలలు,కళాశాలల్లో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో విలేజ్ పోలీస్ ఆఫీసర్లు రోడ్డు భద్రత గ్రామసభలను నిర్వహించి,రోడ్డు సేఫ్టీ కమిటీలను నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపిఎం, ఎంపీ ఓ విజయ్ కుమార్,గ్రామ సర్పంచులు,గ్రామ కార్యదర్శులు,ఆశ వర్కర్లు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం

ముధోల్ :ఏప్రిల్ 17:విజన్ ఆంధ్ర. ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో "స్వశోధన్ ట్రస్ట్" ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్, విద్యార్థుల విరాళాలతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవాలు పాఠశాలలోని విద్యా, ఆరోగ్య సౌకర్యాలను మెరుగుపరచడంలో కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

శ్రీ సరస్వతీ విద్యాపీఠం విభాగ్ పూర్వ అధ్యక్షులు డా. దామోదర్ రెడ్డి కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించగా, పాఠశాల సమితి అధ్యక్షులు రవీంద్రనాథ్ పాండే ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే లక్ష్యంతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయబడిందని, ఇది వారి డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించడానికి దోహదపడుతుందని తెలిపారు.

పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ విరాళాలతో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇది అందరికీ పరిశుభ్రమైన తాగునీటిని అందించడంలో సహాయపడుతుందని రవీంద్రనాథ్ పాండే పేర్కొన్నారు. ఈ సౌకర్యాల కల్పనలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రుల సహకారం ఎంతో ఉందని ఆయన ప్రశంసించారు.

ఈ కార్యక్రమాలలో జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్, పాఠశాల సమితి ఉపాధ్యక్షులు ముత్యాల కిషన్, పాఠశాల అధ్యక్షులు కొండావార్ సంజీవ్, కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్, సహ కార్యదర్శి దర్బార్ నవీన్, కోశాధికారి కోలేకర్ శంకర్, సభ్యులు కంది మానాజీ, కంది దత్తాత్రి, జిందంవార్ వెంకటేష్, పూర్వ విద్యార్థులు బండారి శ్రీకాంత్, దర్బార్ నరేష్, ధర్మపురి రజనీష్, బాస్కరొల్ల శేఖర్, ప్రధానాచార్యులు సారథి రాజు, అకాడమిక్ ఇంచార్జి స్వప్న శర్మతో పాటు పలువురు ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు

## గడి పెద్దాపూర్ లో సీసీ రోడ్డు కు భూమి పూజ



అందోల్ ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని గడి పెద్దాపూర్ గ్రామంలో శుక్రవారం సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొవ్వుల శేషారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ హరికృష్ణ ఏ ఈ పి ఆర్ రమేష్ ,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బసన్న గారి బలరాం, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకిషన్, ఉపసర్పంచ్ శ్రీశైలం,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుర్మ మహేష్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, వార్డు మెంబర్లు అశోక్, అనిల్ విజయ్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భద్రత ప్రమాణాలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలి-ఆర్టిఏ అధికారులు....

**- అరైవ్ .. ఆ లైవ్ కార్యక్రమం బాన్సువాడ బస్టాండ్ లో నిర్వహించారు**



బాన్సువాడ ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర). రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించి సురక్షితం గా గమ్యం చేరాలని శుక్రవారం రోడ్డు రవాణా శాఖ అధికారులు ప్రజలకు సూచించారు. ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక లో భాగంగా అరైవ్ – అలైవ్ కార్యక్రమం బాన్సువాడ బస్ స్టేషన్ లో జరిగినది. జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ ఆదేశాల మేరకు విచ్చేసిన సహాయక మోటార్ వెహికల్స్ తనిఖీ అధికారులు. రజినీ భాయి, కె. ఉదయ్ కుమార్ రోడ్డు భద్రత, ప్రమాదాల పై అవగాహన పై మాట్లాడారు. భద్రతా ప్రమాణాలు పాటించాలి అని, ట్రాఫిక్ రూల్స్ కి లోబడి రహదారి ని ఉపయోగించి సురక్షితంగా గమ్యానికి చేరాలి అని వివరించారు. రోడ్డు ప్రమాదాల తగ్గించాలని లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల ముందుకు వివిధ రకాలుగా అవగాహన కలిగే విధంగా తగు చర్యలు సలహాలు సూచనలు ప్రజలకు అవగాహన కలిగే విధంగా బస్టాండ్లు కార్యాలయాలు కాలేజీలు పాఠశాలలో వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించి అందరికీ అర్థమయ్యే విధంగా కామారెడ్డి రోడ్డు రవాణా శాఖ అధికారులు కార్యక్రమాలు చేయడం గమనార్హం అని పలువురు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమం లో లో ఆర్టీసీ సిబ్బంది ప్రయాణీకులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యతో ఉజ్వల భవిష్యత్తు

**-గోల్ల ఉదయ భాస్కర్**



కొత్తగూడెం, ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర) పాలిటెక్నిక్ కోర్సుల ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చని రుద్రంపూర్ పాలిటెక్నిక్ కాలేజీ మైనింగ్ లెక్చరర్,టీవీఎస్‌పాల ప్రెసిడెంట్ గోల్ల ఉదయ భాస్కర్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక విద్యకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. ప్రస్తుతం సాంప్రదాయ మైనింగ్,సివిల్ వంటి కోర్సులతో పాటు సైన్స్,ఇంజినీరింగ్,ఆటోమేషన్ అండ్ రోబోటిక్స్ వంటి ఆధునిక బ్రాంచ్‌లు కూడా అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. తక్కువ సమయంలోనే నైపుణ్యాన్ని పెంపొందించుకుని ఉద్యోగ అవకాశాలను పొందాలనుకునే వారికి పాలిటెక్నిక్ కోర్సులు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. పాలిసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునే గడువు సమీపిస్తున్నదని గుర్తుచేశారు. ఏప్రిల్ 20 వరకు సాధారణ ఫీజుతో దరఖాస్తు చేసుకోవచ్చని, ఎస్సీ,ఎస్టీలకు 250,ఇతరులకు 500గా ఫీజు నిర్ణయించారని చెప్పారు. ఆలస్యంగా దరఖాస్తు చేసుకునే వారికి ఏప్రిల్ 21న 100 ఏప్రిల్ 22న 300 లేట్ ఫీజు విధించబడు తుందని తెలిపారు. మే13న ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని వెల్లడించారు. పాలిటెక్నిక్ పూర్తి చేసిన వారికి ప్రైవేట్ రంగంతో పాటు రైల్వే,ఎయిర్ ఫోర్స్, సింగరేణి, బీహెచ్ఈఎల్ , ఆర్టీసీ వంటి ప్రభుత్వ సంస్థల్లో కూడా విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఉన్నత విద్యకు కూడా ఇది బలమైన పునాది అవుతుందని తెలిపారు. కొత్తగూడెం రుద్రంపూర్ పాలిటెక్నిక్ కాలేజీలో మైనింగ్, సివిల్,ఎలక్ట్రికల్, మెకానికల్,మెటలర్జీ,ఏ. ఈ. ఐ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ అవకాశాన్ని నిరుపేద మరియు మధ్యతరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక రంగంలో రాణించాలని గోల్ల ఉదయ భాస్కర్ కోరారు.

## వీర్లపల్లి ఫీల్డ్ అసిస్టెంట్‌కు ప్రశంసలు – అవార్డు అందజేత

మర్పల్లి,ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర)?:వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని వీర్లపల్లి గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ (క్షేత్ర సహాయకుడు) వెంకటేష్ ప్రతిభకు గుర్తింపు లభించింది. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఎక్కువ మంది కూలీలకు పని కల్పించినందుకు గాను, గత 15 రోజుల క్రితం పంచాయతీరాజ్ కమిషనర్ ప్రకటించిన ?1,000 నగదు బహుమతి చెక్కును శుక్రవారం డిఆర్డిఓ శ్రీనివాస్ , ఏపిడి సరళ చేతుల మీదుగా వెంకటేష్‌కు చెక్కును అందజేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను వెంకటేష్‌ను అధికారులు మరియు వీర్లపల్లి సర్పంచ్ గారి సమక్షంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ కూలీలకు అండగా నిలుస్తున్న క్షేత్ర సహాయకుడిని ఈ సందర్భంగా అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కార్యాలయానికి చెందిన సైదులు , వెంకటేష్ మర్పల్లి మండల



## వేబ్రిడ్జ్ మోసం... రైతుల కష్టానికి నష్టం

గరిడేపల్లి, ఏప్రిల్ 17 విజన్ ఆంధ్ర వేబ్రిడ్జ్ మోసంతో రైతుల కష్టానికి నష్టం వాటిల్లిన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం తాళ్ళ మల్కాపురం గ్రామంలోని వేబ్రిడ్జ్ మోసం వెలుగులోకి వచ్చింది. తూకం వేయడంలో అవకతవకలు జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. వెలిదండ గ్రామానికి చెందిన గండు సతీష్ ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట పైరు బోరెంలో పోసుకుని తాళ్ల మల్కాపురం శ్రీ వెంకటేశ్వర వెయిట్ బ్రిడ్జి లో వేమెంట్ పెట్టగా 4440 కాంటా వచ్చింది. అక్కడ నుంచి మిర్యాలగూడ వైష్ణవి మిల్లుకి పోగా అక్కడ కూడా వేమెంట్ పెట్టడంతో 4560 కాంట వచ్చింది. 120 కేజీలు తక్కువ రావడంతో రైతు శ్రీ వెంకటేశ్వర వెయిట్ బ్రిడ్జి యాజమాన్యం యమగాని అనిల్ ని అడిగితే మా ఇష్టం మా దగ్గర అలానే వస్తుంది క్వింటా కాకపోతే మూడు క్వింటాలు తేడ వస్తుందని రైతుతో దురుసుగా ప్రవర్తించడని రైతు ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ మోసం కారణంగా రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు. ఎంతో కష్టపడి పండించిన ధాన్యానికి సరైన ధర రావాల్సిన చోట,తూకం లోపాల వల్ల నష్టం వాటిల్లుతుండటంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకున్న కానీ శ్రీ వెంకటేశ్వర వెయిట్ బ్రిడ్జి తీరు మారడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వేబ్రిడ్జ్‌పై తనిఖీలు నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# మృత్యువుతో ప్రయాణం: నిబంధనలు గాలికొదిలేసిన స్క్రాప్ లారీలు !

**-రోడ్లపై విచ్చలవిడిగా ఇనుప చువ్వల రవాణా.. పట్టించుకోని రవాణా శాఖ, పోలీసులు**

**-టైర్లు పేలి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతుంటే దిక్కులేదా?**

**- సామాజిక ప్రేమికుడు కోల రవీందర్ ఆవేదన**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 విజన్ ఆంధ్ర: హైవే రోడ్లపై ప్రయాణం అంటేనే వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా మెదక్ జిల్లా చేగుంట మండలం పరిధిలోని హైవేలపై స్క్రాప్ ఇనుము, స్టీల్ లోడుతో వెళ్తున్న లారీలు సామాన్య ప్రజల పాలిట యమపాశాలుగా మారుతున్నాయి. నిబంధనల ప్రకారం లోడుపై తార్పాల్ కట్టాలి, వెనుక ఇనుప చువ్వలు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ, ఇవేవీ పట్టించుకోకుండా అత్యంత ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న ఈ వాహనాలు పౌరుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి.

-రాత్రి వేళల్లో తీరని ఘోష..

ఈ లారీల నుండి రోడ్డుపై పడుతున్న ఇనుప ముక్కలు, చువ్వల వల్ల బైకులు, కార్ల టైర్లు పగిలిపోతున్నాయి (ఎతీవ దీబతీర్). పట్టపగలు ఏదోలా నెట్టుకొచ్చినా, రాత్రి సమయాల్లో టైరు పగిలి రోడ్డుపై నిలిచిపోతే వాహనదారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. ముఖ్యంగా మహిళలు, కుటుంబాలతో ప్రయాణించే వారు అడవి ప్రాంతాల్లో, నిర్మానుష్య ప్రదేశాల్లో వాహనాలు నిలిచిపోతే ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణనాతీతం.

-కంపెనీల బాధ్యత లేదా?

స్థానిక స్టీల్ కంపెనీలకు ఈ స్క్రాప్ తరలిస్తున్న లారీలు కనీస భద్రత పాటించడం లేదు. నిబంధనలు పాటించని వాహనాలను కంపెనీ లోపలికి అనుమతించకూడదనే నిబంధన ఉన్నా, యాజమాన్యాలు లాభార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నాయి. తక్షణమే ప్రభుత్వం స్పందించి, ఇటువంటి వాహనాలను అనుమతించే కంపెనీలపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

– కోల రవీందర్ ముదిరాజ్ హెచ్చరిక:

తాను తన కారులో రామాయంపేట వెళ్తుండగా చేగుంట హైవేపై ఈ భయంకర దృశ్యాన్ని చూశానని సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. "కళ్ల ముందే ప్రమాదం పొంచి ఉన్నా పోలీసులు, రవాణా శాఖ అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారా? అనిపిస్తోంది. ఇటువంటి వాహనాలను వెంటనే సీజ్ చేయాలి. భారీ జరిమానా విధించడమే కాకుండా, డ్రైవర్లను కఠినంగా శిక్షించాలి. ప్రజాప్రతినిధులు కూడా ఓట్ల కోసం కాకుండా, ప్రజల ప్రాణాల కోసం ఇటువంటి అక్రమ రవాణాపై గళమెత్తాలి" అని డిమాండ్ చేశారు.

– ప్రభుత్వం స్పందించాలి :

జిల్లా యంత్రాంగం, రవాణా శాఖ అధికారులు ఇప్పటికైనా నిద్ర మత్తు వదిలి హైవేలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి. తార్పాల్ లేకుండా, భద్రతా ప్రమాణాలు పాటించకుండా తిరుగుతున్న స్క్రాప్ లారీలను అరికట్టాలి. లేనిపక్షంలో పెను ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని వాహనదారులు హెచ్చరిస్తున్నారు.

# కల్వకుర్తిలో ప్రమాదాల నివారణకు కసరత్తు

## ప్రధాన కూడళ్లలో అధికారుల పరిశీలన

## భద్రతా చర్యలపై దృష్టి

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 17 ఏప్రిల్ 2026 కల్వకుర్తి పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. శుక్రవారం బీఈడీ కళాశాల నుంచి దేవరకొండ రోడ్డువరకు ఉన్న కీలక కూడళ్లైన మహబూబ్ నగర్ చౌరస్తా, హైదరాబాద్ చౌరస్తాలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, డీఎస్పీ వెంకట్ రెడ్డి నేషనల్ హైవే డీఈ సుమిత్‌తో కలిసి రహదారి భద్రతపై చర్చించారు. ట్రాఫిక్ నియంత్రణ, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ మైముద్, సీఐ నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డి, కౌన్సిలర్ చంద్రకాంత్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# చిన్నంబావిలో టీజీఈజేఏసీ నిరసన హోరు:

## -సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతి

?చిన్నంబావి, ఏప్రిల్ 17: (విజన్ఆంధ్ర ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 'తెలంగాణ ఎంప్లాయిస్, టీచర్స్ అండ్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ' (టీజీఈజేఏసీ) పిలుపు మేరకు వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు. జూన్ 2వ తేదీ నాటికి నూతన వేతన సవరణ చట్టాన్ని అమలు చేయాలని, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పెండింగ్ బిల్లులన్నీ తక్షణమే క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను అమల్లోకి తెచ్చి అందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలని, కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పద్ధతినే పునరుద్ధరించాలని కోరారు. ముఖ్యంగా 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన వారికి పాత పెన్షన్ వర్తింపజేయాలని, పెండింగ్ బిల్లులతో పాటు కరువు భత్యం బకాయిలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. 61 సంవత్సరాలు నిండిన వీఆర్వోల సమస్యలను పరిష్కరించడంతో పాటు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా భద్రత కల్పించాలని, వెంటనే సాధారణ బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తమ న్యాయమైన కోర్కెలను నెరవేర్చాలని, ఈ కార్యక్రమంలో మండలంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఐక్యతను చాటారు.

# కొడంగల్ లో నత్త నడకన రోడ్డు విస్తరణ పనులు

కొడంగల్, ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర ):కొడంగల్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు నత్త నడకన కొనసాగుతున్నాయని స్థానిక ప్రజలు మరియు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపమే అందుకు కారణమని వాపోతున్నారు. పట్టణంలోని వినాయక చౌరస్తా లో రోడ్డు ఇరుకుగా ఉండటంతో ఎదురుదురుగా వచ్చి వెళ్లే వాహనాలు తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొంటున్నారు. రోడ్డుకు అడ్డంకిగా విద్యుత్ స్థంబాలు ఉండటంతో వాహన చోదకులకు ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తుస్తున్నారు. రోడ్డు పనులు ఆలస్యం కావడంతో ప్రమాదాల భయం పెరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పనులను వేగవంతం చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో తాసిల్దార్‌కు వినతి పత్రం




టేకులపల్లి, విజన్ లో ఏప్రిల్ 17: ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని టీజీఈ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర, జిల్లా శాఖల పిలుపు మేరకు టేకులపల్లి మండల శాఖ టీజీఈ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం ముందుంచిన ప్రధాన డిమాండ్లు తెలంగాణ రెండవ పిఆర్సీని శివశంకర్ కమిటీ నుండి తెప్పించి 51 శాతం ఫిట్మెంట్‌తో వెంటనే అమలు చేయాలి. ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన రూ. 13 వేల కోట్లకు పైగా ఉన్న పెండింగ్ బిల్లులను ఒకేసారి విడుదల చేయాలి.
మే 1వ తేదీ నుండి ఉద్యోగుల హెల్త్ కార్డులను అమలు పరచాలి. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. 01-09-2004కు ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలి. ఈ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రాన్ని తాసిల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిజీఈ జేఏసి నాయకులు, పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు టి. రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు జి. మోతీలాల్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి రమణ, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు డి. హరికుమార్, ప్రధాన కార్యదర్శి టి. లక్ష్మణ్, టిపిటిఎఫ్ నాయకుడు సమ్మయ్య, టీఎన్జీవో మండల అధ్యక్షురాలు సౌజన్య, టిఎస్ నాయకుడు శంకర్, టీజీటిటిఎఫ్ నాయకుడు పుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ పేదల పెన్నిధి.. ఎమ్మెల్యే కేపీ వివేకానంద

## ముగ్గురు లబ్ధిదారులకు రూ. 4.50 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ పత్రాల పంపిణీ



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేద ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ద్వారా అండగా నిలుస్తూ తన ఉదారతను చాటుకుంటున్నారు. శుక్రవారం చింతల్‌లోని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన ఎల్వోసీ (ూాజ) పత్రాలను పార్టీ నాయకుల సమక్షంలో అందజేశారు. మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న బాధితులకు ఎమ్మెల్యే చొరవతో ప్రభుత్వం నుండి భారీ ఆర్థిక సాయం అందింది. వివరాల్లోకి వెళ్తే..కుత్బుల్లాపూర్ (130) డివిజన్: రామ్ వినోద్ కుమార్‌కు వైద్యం నిమిత్తం రూ. 2,00,000/ మంజూరయ్యాయి.
కుత్బుల్లాపూర్ డివిజన్ (131): పద్మానగర్‌కు చెందిన జి. జగన్‌కు రూ. 1,50,000/ ఎల్వోసీ పత్రాన్ని అందజేశారు. కొంపల్లి సర్కిల్: శ్రీనివాస్ నగర్‌కు చెందిన రుద్రరాజు సాయి బాబా రాజుకు రూ. 1,00,000/- మంజూరయ్యాయి. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎంపీపీ సన్నా కవిత శ్రీశైలం యాదవ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కిషోర్ చారి, గుబ్బల లక్ష్మీనారాయణ, విజయ్, రమణారెడ్డి, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఆర్సి ఫిట్మెంట్ ప్రకటించి పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

## - సిపిఎస్ రద్దు చేయాలి: టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హరిలాల్.



టేకులపల్లి విజన్ ఆంధ్ర ఏప్రిల్ 17: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఇవ్వాల్సిన పిఆర్సి ఫిట్మెంట్‌ను వెంటనే ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హరిలాల్ నాయక్ డిమాండ్ చేశారు. టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో గంగారం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పిఆర్సి అమలు చేస్తామని, డీఏలు విడుదల చేస్తామని, సిపిఎస్‌ను రద్దు చేస్తామని ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. పేరివిజన్ కమిషన్ నివేదికను ఆలస్యం చేస్తూ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు అన్యాయం జరుగుతోందని విమర్శించారు. వెంటనే కమిషన్ నివేదికను తెప్పించి ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి పిఆర్సి అమలు చేయాలని అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన సుమారు రూ. 13 వేల కోట్ల పెండింగ్ బిల్లులను ఒకేసారి విడుదల చేసి వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 2003 తర్వాత నియామకం పొందిన ఉపాధ్యాయులకు కూడా పాత పెన్షన్ వర్తింపజేయాలని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించి, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కూడా డిమాండ్ చేశారు. ప్రభుత్వం ముందుంచిన 63 డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డి. జగన్, ప్రధానోపాధ్యాయులు టి. రామారావు, టిపిటిఎఫ్ మండల కార్యదర్శి జి. నందా, ఉపాధ్యాయులు కె. ఎర్రయ్య, డి. వీరన్న, ఎం. శ్రీనివాసరావు, టీ. బిక్షమయ్య, ఎం. రాంబాబు, బి. కస్నా నాయక్, బి. వీరన్న, బి. శ్రీవాణి, టి. వెంకటరమణ, జి. బిచ్చ, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి మహర్దశ పట్టేనా..?




మర్పల్లి, ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి సమస్యల నిలయంగా మారింది. నిత్యం వందలాది మంది రోగులతో కిటకిటలాడే ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీస వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో పేద ప్రజల ప్రాణాలు గాలిలో దీపాల్లా మారాయి. అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంతో మండల ప్రజల కు నాణ్యమైన వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేద ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఆసుపత్రికి ప్రతిరోజూ మండలంలోని వివిధ గ్రామాల నుండి సుమారు 300 నుండి 500 మంది వరకు రోగులు ఓపీ కోసం వస్తుంటారు. అలాగే, నిత్యం 20 నుండి 30 మంది పేషెంట్లు ఇన్‌పేషెంట్లుగా అడ్మిట్ అయి చికిత్స పొందుతుంటారు. ఇంతటి రద్దీ ఉన్న ఆసుపత్రిలో కీలకమైన సివిల్ సర్జన్, రేడియాలజిస్ట్, ల్యాబ్ అసిస్టెంట్ వంటి పోస్టులు దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా

**అరకొర సిబ్బంది.. అగమ్యగోచరంగా పేదల వైద్యం!**

**-ఖాళీ పోస్టులతో రోగుల అవస్థలు.. ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీ**

**-ఆసుపత్రిని 50 పడకల స్థాయికి పెంచాలి**

అందుబాటులో 108 అంబులెన్స్ లేక అత్యవసర సమయంలో అష్ట కష్టాలు పడాల్సి వస్తుంది. దీంతో నిరుపేద రోగులకు పూర్తిస్థాయి వైద్యం అందడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు లేకపోవడంతో, గత్యంతరం లేని స్థితిలో రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. దీన్ని అదునుగా చేసుకున్న ప్రైవేట్ ఆసుపత్రులు సామాన్యుల నుండి అందినకాడికి దోచుకుంటున్నాయి. కనీస పరీక్షల కోసం కూడా ప్రైవేట్ ల్యాబ్‌లకు వెళ్లాల్సి రావడంతో ఆర్థికంగా ప్రజలు చితికిపోతున్నారు. చుట్టుపక్కల గ్రామాల జనాభా పెరగడంతో, ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆసుపత్రి ఏమాత్రం సరిపోవడం లేదు. దీనిని 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తే మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, అత్యవసర సమయాల్లో ప్రాణనష్టం జరగకుండా ఉంటుందని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయాలని, ఆసుపత్రిని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఉన్నతాధికారులను మండల వాసులు కోరుతున్నారు.

# ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించిన విద్యార్థులు



ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ విద్యార్థులు తెలంగాణ ప్రభుత్వం ఆదేశించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈరోజు కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణంలో ప్రజలకు వివిధ తెలంగాణ ప్రభుత్వ పథకాలు వాటి లక్ష్యాలు, అర్హతలు మరియు విధి విధానాల గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల గూర్చి ముఖ్యంగా యువత స్వయం ఉపాధికై ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం, మహిళలకై ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం, పేదలకు ఉచిత విద్యుత్ ను అందించే గృహజ్యోతి పథకం, ఇల్లు లేని పేదలకు గృహ వసతిని కల్పించే ఇందిరమ్మ ఇల్లు పథకం, రైతులకు పెట్టుబడి సాయానికి చెందిన రైతు భరోసా పథకం, ఇంకా రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతు భీమా, కల్యాణ లక్ష్మి వంటి పథకాల గూర్చి విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకులు యం. నారాయణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్షర సేద్యంలో సరికొత్త ప్రయోగం

**ఫిన్లాండ్‌కు మేడ్చల్ ఉపాధ్యాయులు!**

**ప్రపంచ స్థాయి విద్యా విధానాల అధ్యయనానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం**

**జిల్లా నుంచి ఎంపికైన ఆశా రాణి, విశ్వశాంతికి కలెక్టర్ అభినందనలు**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర): తెలంగాణ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికింది. ప్రభుత్వ పాఠశాలల్లోని బోధనా పద్ధతులను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి సంకల్పంతో.. మన ఉపాధ్యాయులు విదేశీ బాట పట్టనున్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యా విధానాలకు మారుపేరైన ఫిన్లాండ్, జపాన్, వియత్నాం, సింగపూర్ వంటి దేశాలను సందర్శించి, అక్కడి మెళకువలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక బృందాలను ఎంపిక చేసింది.

జిల్లాకు దక్కిన గౌరవం:

రాష్ట్రవ్యాప్తంగా జిల్లాకు ముగ్గురు చొప్పున మొత్తం 99 మంది ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను ఈ పర్యటనకు ఎంపిక చేయగా, అందులో మేడ్చల్ జిల్లా నుంచి ఇద్దరు మహిళా ఉపాధ్యాయులు స్థానం సంపాదించి జిల్లా గర్వపడేలా చేశారు.

బెండి ఆషా రాణి: కుత్బుల్లాపూర్ మండలం, జీడిమెట్ల ప్రభుత్వ పాఠశాల (ఆంగ్ల ఉపాధ్యాయిని).

విశ్వశాంతి: ఘటకేసర్ మండలం, చౌదరిగూడ ప్రాథమికోన్నత పాఠశాల (ఖ్రూ) ఉపాధ్యాయిని.

అధికారుల హర్షం:

ఈ ఇద్దరు ఉపాధ్యాయులు అంతర్జాతీయ స్థాయి శిక్షణకు ఎంపికవ్వడంపై జిల్లా కలెక్టర్ లిలి మను చౌదరి, జిల్లా విద్యాశాఖాధికారిణి ఐ. విజయకుమారి ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు. ఫిన్లాండ్ వంటి దేశాల్లో అమలవుతున్న వినూత్న బోధనా పద్ధతులు, విద్యార్థుల మానసిక వికాసానికి వారు తీసుకుంటున్న చర్యలను క్షుణ్ణంగా పరిశీలించాలని వారు ఆకాంక్షించారు.

లక్ష్యం ఒక్కటే.. విద్యార్థుల ఉన్నతి!

ఈ పర్యటన అనంతరం సదరు ఉపాధ్యాయులు తమ అనుభవాలను జిల్లాలోని ఇతర ఉపాధ్యాయులతో పంచుకోవడమే కాకుండా, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభ్యున్నతికి, వారి విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించనున్నారు. మన విద్యార్థులు ప్రపంచ స్థాయి పోటీని తట్టుకునేలా తీర్చిదిద్దడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశమని విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి.

## వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కొత్త నియామకాలు

భీమదేవరపల్లి ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర) తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు ఆదేశాల మేరకు గురువారం పలు పదవులకు నియామకాలు చేపట్టారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండికోట వెంకన్న, రాష్ట్ర కార్యదర్శి పల్లపు వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర రవీందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో కాజీపేట సంఘం కార్యాలయంలో ఈ నియామకాలు జరిగాయి. భీమదేవరపల్లి మండల ఉపాధ్యక్షులుగా బొమ్మిశెట్టి సంపత్‌ను నియమించగా, మండల యూత్ అధ్యక్షుడిగా శివరాత్రి సుమన్, మండల యూత్ ఉపాధ్యక్షుడిగా గొల్లెన మహేష్‌లను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులు సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## గురుకుల విద్యార్థిని ప్రతిభకు పట్టాభిషేకం

**- ఇంటర్ టాపర్‌కు రావుల శేషగిరి సన్మానం**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17: (విజన్ ఆంధ్ర); కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించే విద్యార్థులే దేశానికి గర్వకారణమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో–కన్వీనర్, గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి కొనియాడారు. ఎల్బీనగర్ నివాసి సాయి కృష్ణ కుమార్తె, గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తూ ఇంటర్మీడియట్‌లో టాప్ ర్యాంక్ సాధించిన సందర్భంగా ఆమెను రావుల శేషగిరి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినిని శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు.

ప్రతిభకు ప్రోత్సాహం: ప్రభుత్వ విద్యార్థులు కార్పొరేట్ స్థాయికి ధీటుగా ర్యాంకులు సాధించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.

మరింత మందికి స్ఫూర్తి: సాయి కృష్ణ కుమార్తె సాధించిన విజయం ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, కుమార్, సునీల్, మురళి, సత్యనారాయణ, శీను తదితరులు పాల్గొని విద్యార్థినిని అభినందించారు.

## ఎస్సార్ మ్యాపింగ్‌పై బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం

చౌటకూర్ మార్చి 17( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండల కేంద్రంలో శుక్రవారం రోజులు తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలకు ఎస్సార్ మ్యాపింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సార్‌కు మ్యాచింగ్ అయిన వారి కుటుంబ సభ్యులు, ముఖ్యంగా కొడుకు, కూతురు, మనవడు, మనవరాలు తదితర కుటుంబ సభ్యుల వివరాలను మ్యాపింగ్‌లో నమోదు చేయాలని శిక్షణలో సూచించారు. శిక్షకులు గోపీకృష్ణ కార్యక్రమాన్ని ప్రారంభించి బిఎల్ఓలకు విధివిధానాలపై అవగాహన కల్పించారు. మ్యాపింగ్ ప్రక్రియను ఖచ్చితంగా నిర్వహించాలని, ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ అనుదీప్, ఆర్ఐ ప్రమోద్ కుమార్, జీపీఓ సత్యనారాయణతో పాటు మండలంలోని బిఎల్ఓలు పాల్గొన్నారు. అధికారులు శిక్షణలో పాల్గొన్న వారికి సందేహాలను నివృత్తి చేస్తూ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.





## బోధన్‌లో ఉద్యోగుల నిరసన... సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం..

బోధన్, ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు ఉద్యోగులు, పెన్షనర్లు వినతి పత్రాన్ని అందించి తమ ముఖ్యమైన డిమాండ్లను వెల్లడించారు. 51 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వినతిలో కోరారు. అలాగే ఉద్యోగుల కోసం హెల్త్ కార్డు పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీజీఈజేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరింత ఉధృతమైన ఆందోళనలు చేపట్టే అవకాశముందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీకి చెందిన పలువురు నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచ్ ను సన్మానించిన యువకులు



మాడుగుల ఏప్రిల్ 17, విజన్ ఆంధ్ర :మాడుగుల మండలంలోని ఆర్కపల్లి గ్రామంలో గ్రామ యువకులు గ్రామ సర్పంచ్ కళ్ళు భాగ్యలక్ష్మి తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. గ్రామ యువకులు వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్న సందర్భంగా సర్పంచ్ను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ భాగ్యలక్ష్మి తిరుపతిరెడ్డి గెలిస్తే ముక్కు తీర్చుకుంటామని హామీ ఉండడంతో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని సందర్శించి ముక్కు తీర్చుకొని లడ్డు ప్రసాదాన్ని మరియు శాలువాతో సర్పంచ్ తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రవీణ్ గౌడ్, శివకుమార్, నవీన్ కుమార్, సాయికుమార్, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత..



కుకునూరుపల్లి, ఏప్రిల్ 17,విజన్ ఆంధ్ర : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని బొబ్బాయిపల్లి సర్పంచ్ సంపత్ యాదవ్ అన్నారు. కుకునూరుపల్లి మండల పరిధిలోని బొబ్బాయిపల్లి కి చెందిన పలువురికి శుక్రవారం సిఎం సహాయనిధి చెక్కులను పంపిణి చేశారు. రెడ్డమైన రఘు , రెడ్డమైన దీనకు పదిహేను వేల రూపాయలు, రెడ్డమైన భాగ్యకు పదమూడు వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజిఎస్ మాజి సభ్యురాలు కోల సద్గుణ, ఉపసర్పంచ్ రాజు, బిఆర్ఎస్ నాయకులు కోల రవీందర్, వార్డు సభ్యులు కన్నెమైన వెంకటేష్,అశోక్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు. చెక్కుల మంజూరుకి సహకరించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డిలకు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేసిన టీజీఈ జేఏసీ నాయకులు

**- దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి**
**- న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి**
**- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్**
**-మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఎమ్మార్వో కి వినతిపత్రం**

చిలిపిచేడ్ ఎప్రిల్ 17 విజన్ ఆంధ్ర : తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ అండ్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వి లచ్చిరెడ్డి చైర్మన్ అండ్ ప్రెసిడెంట్ డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్, వడ్నాల రాజశేఖర్ సెక్రటరీ జనరల్ అండ్ ప్రెసిడెంట్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆదేశాల మేరకు చిలిపిచేడ్ మండల తాసిల్దార్ ని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) నాయకులు కలిసి జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలని, రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని. హెల్త్ కార్డులను తక్షణమే అమలు చేయాలని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ ఇచ్చి తరువాత నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలని, పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలని, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలనే ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) నాయకులు మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు సునీల్ సింగ్ చౌహన్, టిజిఆర్ఎస్ఏ మెదక్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కే కృష్ణ టిపియుఎస్ చిలిపిచేడ్ మండల్ ప్రెసిడెంట్ ఎం మహేష్, టిపివిఎస్ జనరల్ సెక్రెటరీ జి రాధిక టిపిఎస్ డిస్టిక్ సెక్రెటరీ శంకర్ రాథోడ్ టిపివియూఎస్, ఏ మోహన్ యూటిఎఫ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ యుటిఎఫ్ సెక్రెటరీ బుచ్చి రాములు పిఆర్టియు అజయ్ కుమార్, యుటిఎఫ్ ధన్సింగ్, సిపిఎస్ డి ప్రకాష్ నర్సాపూర్ డివిజన్ సెక్రెటరీ నాగరాజు జిపిఓల స్పోర్ట్స్ అండ్ ఆర్గనైజర్ సెక్రెటరీ మల్లేశం పరమేష్ కుమార్ బాబు అఖిల్ తదితరులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నేతకానిలను విస్మరించిన ప్రభుత్వానికి తగిన గుణపారం చెబుతాం

### ఎస్ సిటీ చైర్మన్ సాయిని ప్రసాద్ నేత




జన్నారం, ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర) : నేతకానిల ను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపా ఠం చెబుతామని ఎస్ సిటీ చైర్మన్ తెలంగాణ నేత కాని మహార్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత అన్నారు. శుక్రవారం రోజున జన్నారం మండలకేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కులాల వారిగా జనగణన చేసి విడుదల చేసిన జనాభా లెక్కలలో ఉత్తర తెలంగాణ ప్రాంతంలో ఎస్సీ కు లాలలో అత్యధిక జనాభాను కలిగి ఉన్న నేతకాని సమాజాన్ని విస్మరించి జనాభా లెక్కలలో మా నేత కాని సమాజాన్ని కనీస గుర్తింపును కూడా కల్పించ కుండా విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్నీ తీవ్రం గా ఖండిస్తున్నామని అన్నారు. ఇది కేవలం రాష్ట్ర ప్రభుత్వం నేతకానిలను అణిచివేసే కుట్టలో భాగ మేనని ఆవేదన వ్యక్తంచేశారు. మమ్మల్ని విస్మరిం చిన ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన గుణ పాఠం నేర్పుతామని హెచ్చరించారు. రాష్ట్రవ్యా ప్తంగా 40 నియోజకవర్గాలలో దాదాపు 12 లక్షల నేతకాని జనాభా ఉందన్న విషయాన్ని గుర్తుచేశా రు. నేతకాని సమాజాన్ని చిన్నచూపు చూసిన రా ష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే విధంగా సన్న ద్ధం అవుదామని నేతకాని సమాజానికి ఆయన పి లుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేతకాని కుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోర్లకుంట ప్రభుదాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడిగంగాధర్, మండల అధ్యక్షులు రత్నం లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకట్, విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి అల్లూరి వినోద్, పట్టణ కమిటీ అధ్యక్షులు దుర్గం వసంత్, నందనకారి మహేష్, దుర్గం లక్ష్మీరాజం, తదితరు లు పాల్గొన్నారు.

## దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### -తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్



కొడంగల్, ఏప్రిల్ 17(విజన్ ఆంధ్ర ): దీర్ఘ కలికంగా పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారించాలని తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ ఇ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) పిలుపునిచ్చారు.ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా టీజీఈజేఏసీ ప్రకటించిన కార్యచరణలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక తహసీల్దార్ రాంబాబు కు వినతిపత్రం సమర్పించినారు. అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. టీజీఈ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి , సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళిన అనేక సమస్యలలో కొన్ని సమస్యలు పరిష్కారమైనప్పటికీ ఇంకా అనేక సమస్యలు, నేటికి పెండింగ్‌లోనే ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలనన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. పెండింగులో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ జారీ చేసి తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతి కుమార్ మరియు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మ చెరువు అభివృద్ధి సుందరీకరణ పనులను తొందరగా పూర్తి చేయాలి

**-సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అబ్దుల్ హమీద్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 17 :సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు వద్ద జరుగుతున్న సుందరీకరణ, అభివృద్ధి పనులను శుక్రవారం రోజున సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అబ్దుల్ హమీద్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని పరిశీలించి సంబంధిత అధికారులకు, పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేస్తూ పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న గ్లాస్ బ్రిడ్జిని, చేపడుతున్న పనులను పరిశీలించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా చెరువును అందంగా తీర్చిదిద్దాలని పార్కులు, వాకింగ్ ట్రాక్లు వంటి సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి , మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్, వార్డ్ కౌన్సిలర్ భూక్యా సంపత్ , నాయకులు వడ్డేపల్లి వెంకటరమణ , ఇతర అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## శంకరంపేటలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం



పెద్ద శంకరంపేట: విజన్ ఆంధ్ర: మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శంకరంపేట ఆ మండలంలోని టిటిడి ఫంక్షన్ హాల్లో "ఆతీతీఅజవ "ఆశ్రీఅజవ" రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. రేణుక ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్ఐలు ప్రవీణ్ రెడ్డి, శంకర్, పోచయ్య, ఎన్హెచ్-161 మెడికల్ టీమ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వాహనదారులు, యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ రేణుక మాట్లాడుతూ నిర్లక్ష్యం, అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ వినియోగం వంటి కారణాల వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నియమాల పాటింపు ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. కార్యక్రమంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే షార్ట్ ఫిల్మ్లు, గత ప్రమాదాల వీడియోలను ప్రదర్శించారు. ఎన్హెచ్-161 మెడికల్ టీమ్ సభ్యులు ఫస్ట్ ఎయిడ్, సీపీఆర్ విధానాలపై ప్రదర్శన ఇచ్చారు. ముగింపులో పాల్గొన్న వారితో రోడ్డు భద్రతా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్పై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని పోలీసులు తెలిపారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రారెడ్డి ని సన్మానించిన:బిజెపి

గద్వాల ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో (డి కె బంగ్లా) నూతనంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా ఎస్ రామచంద్రారెడ్డిని నియమించిన సందర్భంగా బీజేపీ యువ నాయకురాలు డీకే స్నిగ్ధరెడ్డి, జిల్లా అధ్యక్షులు తపాలా రామ ఆంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండల వెంకటరాములు, ధరూర్ కుర్వ కిష్టన్న, తదితరులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఫలించిన ఏఐటీయూసీ కృషి..

**-ఎఐటియుసి కృషి ఫలితంగా కాంట్రాక్టు కార్మికుల పనివేలలు మార్పు..**

**- వేసవి ఎండలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ఓపెన్ కాస్టులలో పర్మినెంట్ కార్మికుల పనివేలలు మార్చాలి..**

**-డిప్యూటీ సారయ్య ,బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్లు వెల్లడి..**



ఇల్లందు, ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర)సింగరేణి వ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు పెరుగుతున్న సందర్భంగా కాంట్రాక్టు కార్మికుల పనివేలలు మార్చాలని గత రెండు రోజులుగా స్థానిక జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య ని కలిసి మాట్లాడడం జరిగింది సింగరేణి వ్యాప్తంగా పనివేలలు మార్చినారని వారి దృష్టికి తీసుకెళ్లగ స్పందించి స్థానిక డివైజీఎం సివిల్ రవికుమార్కి ఆదేశించారు వారు శనివారం నుంచి ఇల్లందు ఏరియా కాంట్రాక్టు కార్మికుల పనివేలలు మారుస్తున్నట్లు తెలిపారు ఇది ఏఐటియుసి కృషి ఫలితం అని డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు తెలిపారు. వేసవి ఎండల తీవ్రతను గుర్తించి పనివేలలు మార్చినందుకు హర్షం వ్యక్తం చేశారు అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం ఓపెన్ కాస్టులలో పర్మినెంట్ కార్మికుల పనివేలలు మార్చాలని విజ్ఞప్తి చేసారు అదేవిధంగా కార్మికులకు రెస్టు షెల్టర్లు ఏర్పాటు చేయాలని, మంచి నీటి సౌకర్యం అందుబాటులో ఉంచాలని తగిన జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని కోరారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు

**-అరైవ్ అలైవ్ ద్వారా ఫస్ట్ ఎయిడ్, సీపీఆర్ శిక్షణ**

**-డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ**



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 17 ఏప్రిల్ 2026 రోడ్డు భద్రతలో భాగంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, ఎన్జీవోలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ఫస్ట్ ఎయిడ్, సీపీఆర్ (జూ=) మరియు గోల్డెన్ అవర్ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వర్షిత్ రెడ్డి, కల్వకుర్తి సిఐ నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు.

ఏప్రిల్ 15న కల్వకుర్తి పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సైరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లకు కంటి చూపు చాలా ముఖ్యమని, మంచి చూపుతోనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ శిబిరంలో 38 మంది డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించగా, 16 మందికి కంటి అద్దాలు సూచించారు. ముగ్గురు డ్రైవర్లకు శస్త్రచికిత్స అవసరమని వైద్యులు తెలిపారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్, తూడుకుర్తి వైద్య బృందం పరీక్షలు నిర్వహించింది. కార్యక్రమంలో కల్వకుర్తి, వెల్దండ, చారకొండ, ఉరుకొండ, వంగూరు ప్రాంతాల సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ కు వినతి

చిలుకూరు ఏప్రిల్ 17 :( విజన్ ఆంధ్ర ): ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని చిలుకూరు మండల ఉపాధ్యాయుల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ధ్రువ కుమార్ కు వినతి పత్రాన్ని అందించారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెండింగులో ఉన్న 51% ట్రీట్మెంట్లో పి అర్ సి ని జూన్ రెండులోగా ప్రకటించి అమలు చేయాలన్నారు, పెండింగు బిల్లులను ఒకేసారిగా మొత్తంగా చెల్లించాలని పెన్షన్ పునరుద్దరణ ఈ హెచ్ ఎస్ విధివిధానాలను రూపొందించి నాలుగు డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా స్పందించాలన్నారు, సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉ ధృతస్థాయిలో చేపడుతామని అన్నారు. ఉద్యోగుల హక్కుల సాధనకై నల్ల బ్యాడ్జీలు ధరించి ఎంపీడీవో సిబ్బంది మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు అధ్యక్షులు సురగాని లింగయ్య గౌడ్, పి ఆర్ టి యు అధ్యక్షులు కే నాగేశ్వరావు, యుటిఎఫ్ అధ్యక్షులు మైసయ్య, నరసింహారావు, సైదా, జ్యోతి,సారిక, ఉద్యోగులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## గరిడేపల్లిలో సీజనల్ వ్యాధులపై అవగాహన

**-కేజీబీవీ పాఠశాలలో దోమల మందు పిచికారీ**

గరిడేపల్లి, ఏప్రిల్ 17:లి విజన్ ఆంధ్ర :గరిడేపల్లి మండల కేంద్రంలోని లికస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ కేజీబీవీ లో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లిలిమేకపోతుల వెంకటమ్మ చంద్రయ్యలిలి మరియు గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు లిలిడాక్టర్ వి. నరేష్లిలి పాల్గొని, పాఠశాల ఆవరణలో దోమల మందును పిచికారీ చేయించారు.

ముఖ్య అంశాలు: పరిసరాల పరిశుభ్రత:లివర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సర్పంచ్ సూచించారు. నీరు నిల్వ ఉంటే దోమలు పెరిగి లిలిమలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యాలిలి వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

-ఆహార జాగ్రత్తలు: ఈగలు వాలిన, కలుషితమైన ఆహారం తీసుకోవడం వల్ల లిలిటైఫాయిడ్, నీళ్ల విరోచనాలు, కలరాలిలి వంటి వ్యాధులు సోకుతాయని డాక్టర్ నరేష్ తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలని, ఎల్లప్పుడూ వేడి ఆహారం తీసుకోవాలని మరియు నీటిని కాచి వడబోసి తాగాలని సూచించారు.

-హెచ్.పి.వి ( హెచ్ పి వి ) వ్యాక్సిన్ పై అవగాహన:లి 9 నుండి 14 ఏళ్ల లోపు బాలికలు భవిష్యత్తులో లిలిగర్భాశయ క్యాన్సర్లిలి బారిన పడకుండా ఉండాలంటే లిలిహెచ్.పి.వి వ్యాక్సిన్లిలి వేయించుకోవాలని డాక్టర్ వివరించారు. ఈ వ్యాక్సిన్ ప్రస్తుతం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉందని, బాలికలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లి లిలివడదెబ్బపై జాగ్రత్తలు:లిలి పెరుగుతున్న ఎండల దృష్ట్యా వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.